# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com






హైదరాబాద్ శనివారం 30-1-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 154 పేజీలు: 4 వెల: రూ.1/-


# కరోనా దేశానికి కొత్త పాఠాలను నేర్పింది

**కరోనా సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నాం**
**కరోనాతో ఎందరో ప్రజలను, ఎంపిలను..ప్రణబ్‌నూ కోల్పోయాం**
**వ్యాక్సిన్‌ను తయారు చేసి ..ఎగుమతి చేయడం వరకు వచ్చాం**
**దేశంలో పెద్ద ఎత్తున కరోనా వ్యాక్సినేషన్ కార్యక్రమం**
**సాగు చట్టాలతో రైతులకు మేలే జరుగుతుంది**
**సవాళ్లకు భారత్ వెనకడుగు వేయద్దని నిరూపించాం**
**స్వయం సమృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం**
**ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగం**

న్యూఢిల్లీ,జనవరి29(ఆర్ఎన్ఎ): రైతులకుమేలు చేసేందుకే సాగు చట్టాలను తీసుకుని వచ్చామని ప్రభుత్వం పునరుద్ఘాటించింది. కొత్త సాగు చట్టాలు రూపకల్పన చేయకముందు ఉన్న హక్కులు, సదుపాయాలను తగ్గించలేదని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ స్పష్టం చేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన సాగు సంస్కరణలు.. రైతులకు కొత్త అవకాశాలను, హక్కులను కల్పించినట్లు రామ్‌నాథ్ చెప్పారు. చిన్న, మధ్యతరహా రైతుల శ్రేయస్సు కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, రైతులకు తమ అకౌంట్లలోకి నేరుగా నగదు బదిలీ చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద సుమారు 1,13000 కోట్లు బదిలీ చేసినట్లు ఆయన వెల్లడించారు. పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శుక్రవారం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు. కరోనా మహమ్మారి సంక్షోభం, వాక్సినేషన్, మూడు వ్యవసాయ చట్టాలపై రైతుల నిరసనల మధ్య ఈ దశాబ్దంలో తొలి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కోవిడ్ సంబంధిత నిబంధనలతో ఉభయ సభలు కొలువు దీరాయి. సమావేశాల తొలిరోజు రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ రెండు సభల సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. మరోవైపు 18 రాజకీయ పార్టీలు ఇవాళ రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించాయి. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ సమావేశాలను నిర్వహిస్తున్నారు. కరోనా సంక్షోభ సమయంలో ఉభయ సభల సమావేశాలు కీలకమైనవని రామ్‌నాథ్ అన్నారు. ఇది కొత్త సంవత్సరం అని, కొత్త దశాబ్దం అని, స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల కావొస్తోందన్నారు. ఎటువంటి సవాళ్లు ఎదురైనా.. భారత్ వెనకడుగు వేయదని నిరూపించినట్లు రాష్ట్రపతి తెలిపారు. అన్ని అవరోధాలను భారత్ ఎదుర్కొన్నట్లు ఆయన చెప్పారు. కరోనాపై పోరాటంలో ఎంతో మంది పౌరులను కోల్పోయామన్నారు. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కూడా కరోనా సంక్షోభ సమయంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. కోవిడ్ వేళ ఆరు మంది ఎంపీలు మరణించినట్లు వెల్లడించారు. వారందరికీ నివాళి అర్పిస్తున్నట్లు చెప్పారు. సరైన సమయంలో తీసుకున్న సరైన నిర్ణయాల వల్ల మహమ్మారిని నివారించినట్లు చెప్పారు. పేద ప్రజలకు కూడా మెరుగైన ఆరోగ్య సేవలు అందుతున్నట్లు వెల్లడించారు. స్వయం సమృద్ధి చాలా అవసరం అన్న విషయాన్ని కోవిడ్ నేర్పిందన్నారు. 1.5 కోట్ల మందికి ఉచిత ఆరోగ్యసేవలు అందినట్లు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ కార్యక్రమం మన దేశంలో జరుగుతున్నట్లు చెప్పారు. ఇకపోతే రిపబ్లిక్ డే నాడు ఢిల్లీలో జరిగిన హింస పట్ల రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ స్పందించారు. ట్రాక్టర్ ర్యాలీ వేళ హింస చోటుచేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. రైతు ఉత్పత్తులపై కనీస మద్దతు ధరను తమ ప్రభుత్వం పెంచినట్లు రాష్ట్రపతి వెల్లడించారు. జనవరి 26వ తేదీన జరిగిన ఘటన ఆవేదనకు గురి చేసిందన్నారు. జాతీయ జెండాను, అతి పవిత్రమైన గణతంత్ర దినోత్సవాన్ని అవమానించినట్లు ఆయన చెప్పారు. భావస్వేచ్ఛను కల్పించే రాజ్యాంగమే.. చట్టాలు, ఆంక్షలను పాటించాలని కూడా సూచించినట్లు రాష్ట్రపతి తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఉపయోగపడుతున్నట్లు చెప్పారు. 25 కోట్ల ముద్ర రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. దేశ రైతాంగాన్ని బలోపేతం చేసేందుకు ఆత్మనిర్భర్ భారత్ ఫోకస్ చేసినట్లు చెప్పారు. కొత్త సాగు చట్టాలతో సుమారు 10 కోట్ల మంది రైతులకు లాభపడనున్నట్లు తెలిపారు. దేశంలో 22 ఎయిమ్స్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. కోవిడ్ వేళ తీసుకున్న నిర్ణయాల వల్లే మరణాల సంఖ్యను తగ్గించగలిగినట్లు రాష్ట్రపతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నకాలంలో తీసుకున్ననిర్ణయం కారణగా లక్షలాది పౌరుల ప్రాణాలను కరోనానుంచి కాపడగలిగామంటూ ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్త కేసుల సంఖ్య వేగంగా తగ్గుతోంది. అలాగే రికవరీల సంఖ్య చాలా ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగం భావ ప్రకటనా స్వేచ్ఛను కల్పించిన విషయాన్ని ప్రస్తావిస్తూనే అదే రాజ్యాంగంలోని విధుల్ని బాధ్యతల్ని గుర్తు చేశారు. హక్కులతో పాటు బాధ్యతల్ని కూడా సమ స్థాయిలో తీసుకోవాలని రాష్ట్రపతి సూచించారు. ఇక ప్రభుత్వ పథకాల గురించి రాష్ట్రపతి మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పశువుల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. పశు ధన్ పథకం ప్రతి ఏడాది 8.2 శాతం వృద్ధి చెందుతోందని ఉద్ఘాటించారు. గ్రామీణులకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పిస్తున్నామని అన్నారు. దేశంలో కొత్తగా 22 ఎయిమ్స్‌లకు ఆమోదం తెలిపామని దీనితో దేశ ఆరోగ్య వ్యవస్థను తమ ప్రభుత్వం మరింత బలోపేతం చేసిందని కొనియాడారు. రైతుల ప్రయోజనాలకు 3 సాగు చట్టాలను తీసుకొచ్చాం. లాక్‌డౌన్ సమయంలో ఏ ఒక్కరూ ఆకలితో లేకుండా చూశాం. 80 కోట్ల మందికి 8 నెలల పాటు 5 కిలోల బియ్యం ఇచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌లో మహిళల పాత్ర కీలకంగా మార్చాం అని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ప్రతి సమస్యను దేశమంతా ఒక్కటిగా ఎదుర్కొంది. తుపాన్ల నుంచి బర్డ్‌ఫ్లూ వరకు ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నాం. కరోనా తర్వాత కొత్త సామర్థ్యంతో శక్తివంతమైన దేశంగా భారత్ నిలిచింది. ఆర్థిక రంగాన్ని ఆదుకునేందుకు ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించాం. సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా నిలిచాం. కరోనాపై పోరాటం ఎంతో స్ఫూర్తిదాయకం. సమయానుకూల చర్యలతో కరోనాను కట్టడి చేయగలిగాం. మానవత్వం తో కరోనా వ్యాక్సిన్‌ను ఇతర దేశాలకు పంపించాం. పేదల కోసం వన్ నేషన్, వన్ రేషన్ కార్డు అమలు చేశాం. జన్‌ధన్ యోజన ద్వారా నేరుగా అకౌంట్లోకి నగదు బదిలీ చేశాం. ఆరు రాష్ట్రాల్లో గ్రామీణ్ కల్యాణ్ యోజన అమలు చేశాం. 14 కోట్ల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. దేశంలో కరోనా కేసులు క్రమంగా తగ్గుతున్నాయి. దేశంలో తయారవుతున్న వ్యాక్సిన్లు ఇతర దేశాలకు సరఫరా అవుతున్నాయి. ఆరేళ్ల కాలంలో మెడికల్ సీట్లు గణనీయంగా పెరిగాయి. దేశంలోని 24,000 ఆసుపత్రులలో ఆయుష్మాన్ భారత్ యోజన సౌకర్యాలను అమలు చేస్తున్నాం. ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 7000 కేంద్రాల్లో పేదలు చాలా తక్కువ ఖర్చుతో మందులు పొందుతున్నారు. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ దేశ వార్షిక బ్జడెట్‌ను ప్రవేశపెడతారు. రైల్వే బ్జడెట్‌ను కూడా యూనియన్ బ్జడెట్‌లోనే కలిపి ప్రకటించనున్నారు.

# గల్వాన్ ఘటన దురదృష్టకరం

## 20మంది వీరజవాన్లను కోల్పోయాం: రాష్ట్రపతి

న్యూఢిల్లీ,జనవరి29(ఆర్ఎన్ఎ): గల్వాన్ లోయలో గత ఏడాది చైనా సైనికులతో జరిగిన ఘర్షణలో 20 మంది భారత జవాన్‌లు వీరమరణం పొందిన విషయాన్ని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గుర్తుచేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో ఇవాళ ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రసంగించిన ఆయన.. గత ఏడాది జూన్‌లో గల్వాన్ లోయలో దేశ రక్షణ కోసం 20 మంది భారత జవాన్‌లు చేసిన ప్రాణ త్యాగం ఎన్నటికీ మరువలేనిదని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన ఆ 20 మంది సైనికులఒ ట్ల దేశంలోని ప్రతి పౌరుడు కృతజ్ఞత భావం కలిగి ఉన్నారని రాష్ట్రపతి చెప్పారు. దేశ ప్రయోజనాలను దెబ్బతీసే ఎలాంటి చర్యనైనా తన ప్రభుత్వం సహించబోదని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ స్పష్టంచేశారు. జాతి ప్రయోజనాల పరిరక్షణకు తన ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆయన చెప్పారు. భారతదేశ సౌర్వభౌమత్వాన్ని కాపాడటం కోసం వాస్తవాధీన రేఖ వెంబడి అదనపు బలగాలను మోహరించామని రాష్ట్రపతి తెలిపారు.

# భాతర్ భవిష్యత్‌కు ఈ దశాబ్దం ఎంతో కీలకం

**స్వాతంత్ర్య సమరయోధుల కలల్ని సాకారం చేసుకోవాలి**
**పార్లమెంట్ వద్ద మీడియాతో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,జనవరి29(ఆర్ఎన్ఎ): భారత ఉజ్వలమైన భవిష్యత్‌కు ఈ దశాబ్దం ఎంతో కీలకమని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. పార్లమెంట్ సమావేశాలను ఈ ఏడాదితో పాటు ఈ దశాబ్దానికి తొలి సమావేశాలుగా అభివర్ణించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమీపంలో మీడియాతో మోదీ మాట్లాడుతూ దేశం తన కలల్ని నెరవేర్చుకునేందుకు సువార్ణావకాశం ఇదేనని ఉద్ఘాటించారు. ఈ శతాబ్దానికి సంబంధించి మొదటి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. భారత ఉజ్వల భవిష్యత్‌కు ఈ దశాబ్దం ఎంతో కీలకమైంది. స్వాతంత్ర్య సమరయోధుల కలల్ని సాకారం చేసుకునేందుకు భారత్ ముందున్న సువర్ణావకాశం మన ముందుందని మోదీ అన్నారు. ఆనవాయితీ ప్రకారం.. ముందుగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. అనంతరం ఆర్థిక సర్వేను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని 18 ప్రతిపక్ష పార్టీలు బహిష్కరించాయి. కొత్త వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేస్తున్న రైతులకు సంఘీభావంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విపక్షాలు పేర్కొన్నాయి. కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన, తృణమూల్ ఆధ్వర్యంలో గురువారం సమావేశమైన ప్రతిపక్ష నేతలు ఈమేరకు దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ చేరుకున్న ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు. ఈ దశాబ్దానికి తొలి సమావేశాలు ఇవాళ ప్రారంభం అవుతున్నట్లు ఆయన వెల్లడించారు. భారత్ దివ్యమైన భవిష్యత్తు కోసం ఈ దశాబ్దం చాలా కీలకమైందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేసేందుకు ఇప్పుడు సువర్ణ అవకాశం వచ్చిందన్నారు. ఈ దశాబ్దాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని, జరగబోయే సమావేశాల్లో చర్చలు నిర్వహించాలన్నారు. దేశ ప్రజలు ఇదే కాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల ఆశయాలను తీర్చేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రధాని మోదీ అన్నారు. ఇది బడ్జెట్ సమావేశాల సమయమని, దేశ చరిత్రలో తొలిసారి, 2020లో ఆర్థిక మంత్రి నాలుగైదు మినీ బ్జడెట్లను ప్రవేశపెట్టారని, విభిన్న ప్యాకేజీల రూపంలో ఆ బడ్జెట్ పక్రియ సాగిందన్నారు. ఇప్పుడు కూడా ఇలాంటి బడ్జెట్ ఉంటుందని ఆశిస్తున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. అన్ని అంశాలను పార్లమెంటులో చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని కూడా ప్రధాని అన్నారు.

# ప్రపంచానికి తరగని ఆస్తిగా భారత్

**అతిపెద్ద వ్యాక్సినేషన్ కార్యక్రమం అభినందనీయం**
**వ్యాక్సినేషన్‌లో భారత్ కీలక పాత్ర పోషించాలి**
**ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్**

న్యూయార్క్,జనవరి29(ఆర్ఎన్ఎ): కరోనాను అంతమొందించేందుకు భారీ స్థాయిలో టీకాలను తయారు చేయగల భారత సామర్థ్యం... ప్రపంచానికే ఓ పెద్ద ఆస్తి అని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ అభివర్ణించారు. అంతర్జాతీయంగా ప్రారంభమైన వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భారత్ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. భారత్‌లో దేశీయంగా అనేక టీకాలు తయారవుతున్న విషయం తమకు తెలుసని, ఆయా సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ప్రధాన పాత్ర పోషించేందుకు భారత్ సైతం సిద్ధంగా ఉందని తాము ఆశిస్తున్నామన్నారు. కరోనా టీకా ప్రపంచ దేశాలకు వీలైనంత త్వరగా చేరే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన టీకాల తయారీ లైసెన్స్‌లను ఆయా సంస్థలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉత్పత్తి కేంద్రాలకు బదిలీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ ఇప్పటి వరకు 55 లక్షల డోసులను ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు బహుమానంగా పంపిన విషయం తెలిసిందే. త్వరలో కరీబియన్ దేశాలతో పాటు, ఒమన్, నికరాగ్వా, పసిఫిక్ ద్వీప దేశాలకు సైతం టీకా అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అనురాగ్ శ్రీవాస్తవ తెలిపారు. అలాగే ఆఫ్రికా దేశాలకు ప్రత్యేకంగా కోటి డోసుల్ని, ఐరాసకు 10 లక్షల డోసుల్ని ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.

# లోక్‌సభలో దివంగత నేతలకు నివాళి

## సమావేశాలు సోమవారానికి వాయిదా

న్యూఢిల్లీ,జనవరి29(ఆర్ఎన్ఎ): లోక్‌సభ సోమవారానికి వాయిదా పడింది. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో శుక్రవారం రాష్ట్రపతి రామ్‌నాథ్ ప్రసంగం తర్వాత లోక్‌సభ సమావేశమైంది. ఇటీవల మరణించిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ఎంపీలకు స్పీకర్ ఓం బిర్లా నివాళి అర్పించారు. అనంతరం సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఆ సమయంలో విపక్షాలు రైతు చట్టాలపై చర్చ చేపట్టాలని డిమాండ్ చేశాయి. విపక్ష సభ్యుల నినాదాల మధ్యే కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ .. ఎకనామిక్ సర్వేను ప్రవేశపెట్టారు. రెండు భాగాల్లో ఆర్థిక సర్వే కాపీలను ప్రచురించారు. విపక్ష ఎంపీలు నినాదాలు చేస్తున్న తరుణంలో స్పీకర్ ఓం బిర్లా సభను సోమవారానికి వాయిదా వేశారు. ఫిబ్రవరి ఒకటో తేదీన ఉదయం 11 గంటలకు మళ్లీ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. 2021-22లో జీడీపీ వృద్ధి 11 శాతంగా ఉంటుందని ఎకనామిక్ సర్వే అంచనా వేసింది.

# జీడీపీ వృద్ధిరేటు 11శాతంగా వెల్లడించిన ఆర్థిక సర్వే

**ప్రభుత్వ వినియోగం ద్వారా వృద్ధి రికవరీ అయ్యే అవకాశం**
**దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం ప్రారంభమైంది**
**లోక్‌సభకు ఆర్థిక సర్వేను ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్**

న్యూఢిల్లీ,జనవరి29(ఆర్ఎన్ఎ): కరోనాసంక్షోభం, వాక్సినేషన్, మూడు వ్యవసాయ చట్టాలపై రైతుల నిరసనల మధ్య ఈ దశాబ్దంలో తొలి పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభ మయ్యాయి. సమావేశాల తొలిరోజు కోవిడ్ సంబంధిత నిబంధనలతో కొలువు దీరిని ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగించారు. అనంతరం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. మెగా కరోనా వ్యాక్సినేషన్ పక్రియతో శరవేగంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందనుందని ఆర్థిక సర్వే అభిప్రాయ పడింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రియల్ జీడీపీ వృద్ధి రేటు 11 శాతమని ఆర్థిక సర్వే వెల్లడించింది. నామినల్ జీడీపీ వృద్ధి రేటు 15.4 శాతమని తెలిపింది. ప్రభుత్వ వినియోగం ద్వారా వృద్ధి రికవరీ అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. కంబైన్డ్ ఫిస్కల్ డెఫిసిట్ 2020-21 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించిపోతుందని పేర్కొంది. ఈ ఆర్థిక సర్వే నివేదికను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శుక్రవారం పార్లమెంటుకు సమర్పించారు. అనంతరం లోక్‌సభ సోమవారానికి వాయిదా పడింది. కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం ప్రారంభమైనందువల్ల ఈ ఆర్థిక సర్వే నివేదికకు ప్రాధాన్యం ఉంది. ఈ సర్వేలో వెల్లడైన అంశాల ఆధారంగానే ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే బ్జడెట్‌ను రూపొందిస్తారు. ప్రభుత్వం ప్రకటించిన అంచనాల ప్రకారం భారత దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.7 శాతం క్షీణించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభుత్వం వ్యయ ప్రణాళికను కొనసాగిస్తుందని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. ఓ ప్రైవేట్ సర్వే వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఏడాది మార్చినాటికి ద్రవ్య లోటు జీడీపీలో 7.25 శాతం ఉండవచ్చు, దీనిని 3.4 శాతానికి పరిమితం చేయాలని అంతకుముందు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ప్రభుత్వం ముందు ఉన్న ప్రధాన సవాలు కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఉపాధి కోల్పోయినవారికి ఉపాధి అవకాశాలను సృష్టించడ మేనని ఆర్థికవేత్తలు చెప్తున్నారు. ప్రస్తుత ఆర్థిక వృద్ధి రేటు రుణాత్మకంగా ఉంది. దీనికి కరోనా లాక్‌డౌన్ కారణమని, దీని వల్ల ఒక్క ఇండియానే కాకుండా అనేక దేశాలు ఆర్థికంగా దెబ్బతిన్నాయని ఆమె పేర్కొన్నారు. ఇక ఆర్థిక సర్వే 2020-21 ప్రకారం.. 2021 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వృద్ధి -7.7 శాతంగా ఉందని, ఇక 2022 ఆర్థిక సంవత్సరంలో 11.5 శాతంగా ఉండనుందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ లెక్కల్ని ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ ఆధారంగా తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు. పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి, ప్రసంగించిన అనంతరం లోక్‌సభ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక సర్వే 2020-21 నివేదికను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. కాగిత రహిత బడ్జెట్ నేపథ్యంలో అన్ని పత్రాలు, ఆర్థిక సర్వే ఆన్‌లైన్లో అందుబాటులోకి రానున్నాయి. వ్యవసాయ రంగంపై కరోనా వైరస్ ప్రభావం పడలేదు. అన్ని రంగాలు సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ వ్యవసాయ రంగంలో మాత్రం వృద్ధి నమోదు చేసిందని తెలిపింది. కాంటాక్ట్ ఆధారిత సేవలు, తయారీ, నిర్మాణ రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వ వినియోగం, నికర ఎగుమతుల క్షీణత ఆర్థికవృద్ధిని బాగాప్ర భావితం చేశాయి. అయితే ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం రానున్న రెండేళ్ళలో వేగంగా దేశీయ ఆర్థికవ్యవస్థ పుంజుకోనుంది. 17 సంవత్సరాల్లో తొలిసారిగా 2021 ఏడాదిలో జీడీపీలో కరెంట్ ఖాతా మిగులు 2 శాతంగా ఉంటుంది. నిరుపేదలను పేదరికం నుంచి బయట పడేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థికవృద్ధిపై దృష్టి పెట్టాలని కోరింది. కరోనా నేపథ్యంలో హెల్త్ కేర్ రంగంపై మరింత దృష్టి కేంద్రీకరించాల్సి ఉందని సర్వే సూచించింది. అలాగే చురుకైన కౌంటర్ సైక్లికల్ ఫిస్కల్ పాలసీలకు పిలుపు నిచ్చింది. ఆర్థిక సంక్షోభాలను పరిష్కరించే క్రమంలో రాజులకాలంనాటి పురాతన మార్గాలను ఉదాహరించింది. వినియోగాన్ని భారీగా పెంచాలని సాధారణ సంవత్సరాలతో పోలిస్తే మాంద్యం సమయంలో, మెండైన ఉపాధి అవకాశాల కల్పనతోపాటు, ప్రైవేటు రంగం ఆర్థిక సంపదను మెరుగుపర్చడాకి కృషి చేయాలని శుక్రవారం విడుదల చేసిన సర్వే సిఫారసు చేసింది. కాగా కోవిడ్-19 విస్తరణ, పలువురు సభ్యులకు కరోనా సోకిన ఆందోళనల మధ్య వర్షాకాల సమావేశాలను కుదించారు. అలాగే శీతాకాల సమావేశాలను రద్దు చేసిన తరువాత జరుగుతున్న ఈ పార్లమెంటు సమావేశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# గురుకుల విద్యార్థులు తెలంగాణ ఖ్యాతిని లోకానికి చాటాలి : మంత్రి కొప్పుల

హైదరాబాద్, జనవరి 29: జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో సత్తా చాటి ఆయా కాలేజీల్లో సీట్లు సాధించిన గురుకుల విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో స్థిరపడి తెలంగాణ ఖ్యాతిని లోకానికి చాటాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. అదేవిధంగా మనం ఏ వర్గం నుండి వచ్చామో ఆ వర్గానికి సేవ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నగరంలోని గౌలిదొడ్డిలో గల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్, ఐఐటీ, ఎన్ఐటీ సీట్లు సాధించిన విద్యార్థుల అభినందన సభ శుక్రవారం జరిగింది. విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థులను అభినందించారు. గురుకుల విద్యాలయాల చరిత్రలో ఇది ఒక సువర్ణ అధ్యాయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను సిద్ధం చేయడానికి ఉచిత దీర్ఘకాలిక ఇంటెన్సివ్ కోచింగ్ కార్యక్రమాలను ఆమోదించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా గురుకులాలలో బోధన కొనసాగుతున్నందన్నారు. విద్యతో పాటు వివిధ అంశాలలో గొప్పగా రాణిస్తున్నారని విద్యార్థినీ, విద్యార్థులను మంత్రి అభినందించారు. జాతీయ పోటీ పరీక్షలలో మన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించే విధంగా సీఎం ఈ సంస్థలను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. మన దేశంలోని విద్యారంగంలోనే ఇది అసామాన్యమైనదన్నారు. దేశం మొత్తం తెలంగాణ గురుకులాల వైపు చూస్తుందన్నారు.

ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం దేశంలోని కష్టతరమైన ఐఐటీ-జేఈఈ, నీట్ ప్రవేశ పరీక్షలలో ప్రతిభ కనపరిచిన 135 మంది పేద విద్యార్థుల కల నిజమైందన్నారు. సంక్షేమ విద్యాలయాల చరిత్రలోనే తొలిసారిగా 80 మంది విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీలలో ప్రతిభ కనపరిచి సీట్లు సాధించారన్నారు. ఈ ఏడాది ఎంబీబీఎస్‌లో 135 మంది విద్యార్థులకు సీట్లు లభించాయన్నారు. టాపంలందరూ మొదటితరం విద్యార్థినీ, విద్యార్థులని.. వీరంతా నిరుపేద కుటుంబాల నుంచి వచ్చినవాళ్లేనని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జాతీయ పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ. 50 వేల చొప్పున చెక్కులు అందజేశారు. విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అంతకుముందు షేక్‌పేట ఎస్సీ గురుకుల పాఠశాలలో మంత్రికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా యూత్ పార్లమెంట్, యుఎన్‌వో సదస్సులో మంత్రి కొప్పుల ఈశ్వర్ విద్యార్థులను ఉద్దేశించి ఉత్తేజిత ప్రసంగం చేశారు.

# రైతులు వ్యవసాయం మానేస్తే ఏమవుతుందో తెలుసుకోండి

## -బిజెపి నేతలపై మనీష్ సిసోడియా విమర్శలు

న్యూఢిల్లీ,జనవరి29(ఆర్ఎన్ఎ): గణతంత్ర దినోత్సవం రోజున ఢిల్లీలో జరిగిన రైతుల ట్రాక్టర్ పరేడ్‌లో హింస చెలరేగడంపై బీజేపీ నేతలు లక్ష్యంగా ఢిల్లీ డిప్యూటీ సీఎం మనోష్ సిసోడియా విమర్శలు గుప్పించారు. రైతుల నిరసన నేపథ్యంలో కేంద్ర ప్ర

నేటినిజం
శనివారం 30-1-2021

# భారత్ సత్తాకు ఐక్యరాజ్యసమితి ప్రశంసలు

కరోనా కష్టాలకు దాదాపు పదినెలలు.. అది మనదేశంపై దాడి చేసింది మొదలు..నేటి వరకు చూసుకుంటే అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. తొలుత మన మూతికి మాస్కు కూడా లేని దశ నుంచి ఇవ్వాళ వ్యాక్సిన్‌ను తయారు చేసి ప్రజలకు అందించే స్థాయికి చేరుకున్నాం. మనదేశ ప్రజలకే కాకుండా ప్రపంచ ప్రజలకు అందించే స్థాయికి చేరుకున్నాం. ఇది సామాన్య విషయం కాదు. భారతదేశం అనుసరించిన ఓ పటిష్ట ప్రణాళికతో మాత్రమే ఇది సాధ్యమయ్యింది. అనేక దేశాలకు ఇప్పటికే వ్యాక్సిన్ ఎగుమతి చేయ గలిగాం. అనేక దేశాలు వ్యాక్సిన్ సరఫరా చేస్తున్నందుకు మనదేశాన్ని అభినందిస్తున్నాయి. కరోనాను ప్రపంచం మీదకు వదిలిన చైనా మాత్రం వ్యాక్సిన్ తయారు చేసి ప్రపంచానికి అండగా నిలవలేక పోయింది. కానీ మనం మాత్రం ఎలాంటి సంకోచం లేకుండా ప్రపంచాన్ని ఆదుకునేందుకు ముందుకు రాగలిగాం. ఇది సామాన్య విషయం కాదు. భారతదేశానికున్న ఆత్మస్థయిర్యానికి..మన మేధో సంపత్తికి ఇది తార్కాణం. ఇదే సందర్భంలో తాజాగా భారత్‌పై ఐక్యరాజ్య సమితి ప్రశంసల జల్లు కురిపించింది. భారీ స్థాయిలో కరోనా టీకాలను ఉత్పత్తి చేయలగల భారత్ సామర్థ్యం ప్రపంచానికే ఓ పెద్ద ఆస్తిగా అభివర్ణించింది. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న కరోనా వ్యాక్సినేషన్‌పై ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రాస్ మాటాడారు. కరోనా మహమ్మారి నిర్మూలన కోసం ప్రపంచవ్యాప్తంగా ప్రారంభమైన వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఇండియా కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. అందుకు భారత్ సైతం సిద్ధంగా ఉన్నట్లు తాము భావిస్తున్నామని తెలిపారు. అక్కడ దేశీయంగా తయారవుతున్న వ్యాక్సిన్‌ల గురించి తమకు తెలుసన్న ఆంటోనియో.. ఆయా టీకా తయారీ సంస్థలతో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. అన్ని దేశాలకు కరోనా వ్యాక్సిన్ వీలైనంత త్వరగా చేరే దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఐక్యరాజ్యస్త్నన్నట్లు చెప్పారు. సరైన సమయంలో తీసుకున్న సరైన నిర్ణయాల వల్ల సమితి అభిప్రాయ పడింది. ఇంతకన్నా ప్రశంసలు మనకు అక్కర్లేదు. ఎన్నో మహ మ్మారిలను ఎదుర్కొన్న అనుభవం మనది. అందుకు అకుంఠిత దీక్షతో..దక్షతతో మన సైంటిస్టులు వ్యాక్సిన్ రూపొందించారు. ఇప్పటికే శ్రీలంక, బంగ్లాదేశ్, బ్రెజిల్, నేపాల్ తదితర దేశాలకు మనం వ్యాక్సిన్ పంపించాం. మరిన్ని దేశాలకు పంపేందుకు సన్నద్ధతను తెలిపాం. ఇదంతా దేశ నాయకత్వ పటిమతో పాటు, అందుకు అనుగుణంగా సైంటిస్టుల కృషిగా చూడాలి. ఐక్యరాజ్యసమితి ఇంతగా మనగురించి చెప్పడం ఆషామాషీ కాదు. అధ్యయనం చేయకుండా ఇలా చెప్పిందనడానికి లేదు. పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు ప్రారంభం రోజు ఇలాంటి సానుకూల వ్యాఖ్యలు రావడం భారతదేశానికి గర్వకారణంగా చూడాలి. అలాగే మనమెంతగా పోరాడి ఈ దశకు చేరుకున్నామో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగం లోనూ ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల కావొస్తోందంటూ.. ఎటువంటి సవాళ్లు ఎదురైనా.. భారత్ వెనకడుగు వేయదని నిరూపించినట్లు రాష్ట్రపతి తెలిపారు. అన్ని అవరోధాలను భారత్ ఎదుర్కొన్నట్లు ఆయన చెప్పారు. కరోనాపై పోరాటంలో ఎంతో మంది పౌరులను కోల్పోయామన్నారు. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కూడా కరోనా సంక్షోభ సమయం లోనే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. కోవిడ్ వేళ ఆరు మంది ఎంపీలు మరణించినట్లు వెల్లడించారు. వారందరికీ నివాళి అర్పిసు మంది ఎంపీలు మరణించినట్లు వెల్లడించారు. వారందరికీ నివాళి అర్పిసు మహమ్మారిని నివారించినట్లు చెప్పారు. పేద ప్రజలకు కూడా మెరుగైన ఆరోగ్య సేవలు అందుతున్నట్లు వెల్లడించారు. స్వయం సమృద్ధి చాలా అవసరం అన్న విషయాన్ని కోవిడ్ నేర్పిందన్నారు. 1.5 కోట్ల మందికి ఉచిత ఆరోగ్యసేవలు అందినట్లు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ ప్రోగ్రామ్ మన దేశంలో జరుగుతున్నట్లు గుర్తు చేశారు. దేశంలో 22 ఎయిమ్స్ కళాశాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. కోవిడ్ వేళ తీసుకున్న నిర్ణయాల వల్లే మరణాల సంఖ్యను తగ్గించగలిగినట్లు రాష్ట్రపతి తెలిపారు. మొత్తంగా కరోనా వేళ మనమంతా కూడా కష్టాలను ఎదుర్కొన్నాం. చాలామంది ఆస్పత్రుల్లో చేరి ప్రాణాలు కోల్పోయారు. డబ్బులు కట్టలేక ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీపై చాలామంది పోరాటం చేశారు. ఈ దశలో మనదేశం వైద్యరంగంలో సాధిస్తున్న అభివృద్ధి పేదలకు చేరాలి. కరోనాలాంటి కష్టా సమయాల్లో ప్రజలను ఆదుకునే ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయాలి. దేశంలో ఉపాధిరంగాలకు ప్రోత్సాహం పెంచాలి. బడ్జెట్ సమావేశాలు జరుగున్న వేళ ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం మంచింది. ఎలాంటి నిర్ణయం తీసుకున్నా అది బడుగ,బలహీన, సామాన్య ప్రజలకు ఏ మేరకు మేలు చేస్తుందన్న దృష్టితో ముందుకు సాగాలి. కరోనా కష్టాలను ఎదుర్కొని ఎలా సత్తా చాటమో చెప్పిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ భవిష్యత్ కార్యాచరణను కూడా వివరిస్తే బాగుండేది. ప్రజలను ఏ రకంగా ముందుకు తసీఉకుని పోతున్నారో తెలపాల్సింది. కోవిడ్ సహా అనేక సమస్యల్ని దేశ ప్రజలు ఎదుర్కొన్నారని, అయితే వీటిన్నిటిపై దేశం ఐకమత్యంగా పోరాడిందని భారత రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ పార్లమెంటులో అన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా కరోనా సమస్య ఉందని, అయితే భారత్ సమర్థంగా ఎదుర్కొని ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ఇక ప్రభుత్వ పథకాల గురించి రాష్ట్రపతి మాట్లాడుతూ 6 రాష్ట్రాల్లో గ్రామీణ్ గరీభ్ కల్యాణ్ యోజనను తమ ప్రభుత్వం అమలు చేసిందని, 14 కోట్ల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని అన్నారు. ఆత్మనిర్భర్ భారత్ ఎంతో ప్రతిష్టాత్మకమని ఉద్ఘాటించారు. పేదల కోసం వన్ నేషన్.. వన్ రేషన్ అమలు చేశామని, జన్‌ధన్ యోజన ద్వారా నేరుగా అకౌంట్లలోకి నగదు బదిలీ పేర్కొన్నారు. అయినా ఇంకా అనేకానేక సమస్యలను దేశ ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం దీనిపై ప్రధానంగా దృష్టి సారించాలి.

## కందిరైతులకు గిట్టుబాటు ధరలు ఏవీ?

### -అమ్మకాలు లేక అన్నదాతల ఆందోళన

వరంగల్,జనవరి29(ఆర్ఎన్ఎ): రోజురోజుకు మార్కెట్‌లో కింది ధర పడిపోతుండడంతో కన్నీరుమున్నీరవు తున్నారు.అప్పులను తలుచుకొని కన్నీరు పెట్టుకుంటున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కోటి ఆశలతో కంది సాగు చేసిన కర్షకులు రోజురోజుకు ధర పడిపోతుండడంతో పెట్టిన పెట్టుబడీ చేతికొచ్చే పరిస్థితి లేదని రైతన్నలు వాపోతున్నారు. ఏడాది కంది సాగుపై రైతులు ఎన్నో ఆశలు పెంచుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కంది విరగ కాసింది. పంటతో కష్టాలు తీరుతాయని ఆశపడ్డారు. తీరా పూత దశలో పచ్చ పురుగు ఉధృతంగా వ్యాపించింది. పురుగును నివారించేందుకు రూ.వేలకు వేలు వెచ్చించి మందులు పిచికారి చేశారు. పంట చేతికొస్తున్న సమయంలో ఎండు తెగులు ఆశించడంతో కాతతోనే చెట్టు నిలువునా ఎండిపోతుండడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ఇప్పటికే పచ్చపురుగు, ఎండు తెగులుతో దిగుబడి సగానికి సగం తగ్గిపోయింది. అందులో అత్యధికంగా 6 లక్షల ఎకరాలకు పైగా పత్తిని పండిస్తున్నారు. గత సంవత్సరం ఈ రైతులకు తీరని నష్టం వాటిల్లింది. అప్పుల పూబిలో కూరుకుపోయి వందల సంఖ్యలో ఆత్మహత్యలు చేసుకున్నారు. సమస్య తీవ్రతను గమనించిన ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా పత్తి సాగును తగ్గించి కంది, పెసర వంటి అపరాలపై దృష్టి పెట్టేలా ప్రచారం నిర్వహించింది. ఫలితంగా తెల్లబంగారం సాగు విస్తీర్ణం తగ్గింది. ఏడాది కంది సాగు విస్తీర్ణం పెరిగి, ధర తక్కువగా పలుకుతుండడంతో మద్దతు ధర కల్పించేందుకు గతేడాది వరంగల్, జనగామ, మహబూబాబాద్, కేసముద్రం మార్కెట్లలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసారు.

## యాపిల్ సాగుతో లాభాలు

భద్రాద్రికొత్తగూడెం,జనవరి29(ఆర్ఎన్ఎ): జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతులు తెలంగాణ యాపిల్ సాగుతో రైతులు లాభాలు పండిస్తున్నారు. ఇది మంచి ఫలితాలను ఇస్తోందని జిల్లా ఉద్యాన శాఖాధికారి పేర్కొన్నారు. బూర్గంపాడు, అశ్వారావుపేట, దమ్మపేట, సుజాతనగర్‌లలో ఈ సాగు అధికంగా చేస్తున్నారన్నారు. క్షేత్ర పర్యటనలో పలుప్రాంతాల్లో పంటతీరును పరిశీలించి రైతులతో ముచ్చింటానని అన్నారు. రైతులు చేపట్టిన తెలంగాణ యాపిల్ సాగును పరిశీలించారు. ఆది 6 నెలల పంట అని ఒక చెట్టుకు 20-25 కిలోల దిగుబడి మొదటి సంవత్సరం వస్తుందన్నారు. తర్వాత 50-100 కిలోల దిగుబడి వస్తుందన్నారు. సేంద్రియ పద్ధతిలో సాగుచేస్తే హెక్టార్‌కు 8వేల కిలోలదిగుబడి సాధించవచ్చన్నారు. హెక్టార్‌కు రూ.4,80,000 ఆదాయం వస్తుందన్నారు. దీనికి మార్కెట్ డిమాండ్ కూడా ఉందన్నారు.

## భారత్ నుంచి మరిన్ని వ్యాక్సిన్లు

### ఇతర దేశాలకు కూడా పంపిణీ చేస్తాం
### భారత్ అసాధ్యాలను సుసాధ్యం చేసే గడ్డ
### ఏ సవాలునైనా ఎదుర్కొనే సామర్థ్యం మనకుంది
### ప్రపంచం బాధ్యతనూ తలకెత్తుకున్నాం
### భారత్‌లోనే 4వ పారిశ్రామిక విప్లవం
### దావోస్ 'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్' సమావేశంలో ప్రధాని

న్యూఢిల్లీ,జనవరి29(ఆర్ఎన్ఎ): కరోనా సంక్షోభ సమయంలో భారత్ యావత్ ప్రపంచానికి బాధ్యత వహించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలకు కరోనా వ్యాక్సిన్లను సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌ను ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. గురువారం (జనవరి 28) దావోస్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ విర్చువల్ ద్వారా ప్రసంగించారు. భారత్ ఇప్పటికే రెండు వ్యాక్సిన్లను ఉత్పత్తి చేస్తోందని.. త్వరలో మరో రెండు టీకాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. స్ఫూర్తివంతమైన వ్యాఖ్యలతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. '130 కోట్ల జనాభా ఉన్న దేశం నుంచి మీకు ఆశ మరియు విశ్వాసం యొక్క సందేశాన్ని అందించడానికి వచ్చా. కరోనా వైరస్ ప్రభావానికి గురైన అత్యంత వరెస్ట్ దేశంగా భారత్ నిలుస్తుందని చాలా మంది నిపుణులు అంచనా వేశారు. భారత్‌లో కొవిడ్ కారణంగా 20 లక్షల మంది మరణిస్తారని చెప్పారు. కానీ, అలా జరగలేదు. ఆ అంచనాలను భారత్ తలకిందులు చేసింది' అని మోదీ అన్నారు. భారత్ ఇప్పటివరకు అనేక దేశాల్లో ప్రజల ప్రాణాలను కాపాడిందని మోదీ పేర్కొన్నారు. 150 దేశాలకు ఔషధాలను సరఫరా చేసిందని తెలిపారు. వ్యాక్సిన్ ఉత్పత్తికి అవసరమైన సాంకేతికతను, మౌలిక సదుపాయాలను అందింస్తోందని చెప్పారు. 'ప్రపంచవ్యాప్తంగా గగనతల రాకపోకలు నిలిచిపోయిన వేళ భారత్ మాత్రం ఒక లక్ష పౌరులను వారి దేశాలకు పంపించింది. 150 దేశాలకు అత్యవసరమైన మందులను సరఫరా చేసింది' అని మోదీ పేర్కొన్నారు. భారత్ అసాధ్యాలను సుసాధ్యం చేసే గడ్డ అని మోదీ అన్నారు. దేశంలో కేవలం 12 రోజుల్లోనే 23 లక్షల మందికి కరోనా వ్యాక్సిన్ పంపిణీ చేశామని మోదీ చెప్పారు. కొన్ని నెలల్లో 30 కోట్ల మందికి టీకాలు అందిస్తామని పేర్కొన్నారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందిన తొలి రోజుల్లో పీపీఈ కిట్లు, మాస్కులను విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న భారత్.. ఇప్పుడు వాటిని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తోందని అన్నారు. ఈ సదస్సులో వివిధ దేశాల నుంచి ప్రతినిధులతో పాటు 400 మంది వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. పలు ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. ప్రధాని మోదీ దీన్ని నాలుగో పారిశ్రామిక విప్లవంగా పేర్కొన్నారు.

## చట్టాల అఖిలపక్ష ఏర్పాటు చేయండి

### పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ
### వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా బెంగాల్ అసెంబ్లీలో తీర్మానం

కోల్‌కతా,జనవరి29(ఆర్ఎన్ఎ): నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పశ్చిమబెంగాల్‌లోని టిఎంసి ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది.

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి పార్థ చటర్జీ ప్రవేశపెట్టిన ఈ తీర్మానంపై ముఖ్యమంత్రి మమత బెనర్జీ మాట్లాడుతూ కేంద్రం ఈ చట్టాలను రద్దు చేయడమో లేదా ప్రభుత్వం నుంచి తప్పుకోవడమే చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ చట్టాల ఉపసంహరణ ప్రక్రియపై చర్చించేందుకు ప్రధాని మోడీ వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. గతంలో కార్పొరేట్ల రుణాలను మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం.. రైతులకు కూడా అదేవిధమైన లబ్ధి చేకూర్చాలని డిమాండ్ చేశారు. ఈనెల 26న రైతుల చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీ పట్ల పోలీసులు వైఖరి సరిగ్గా లేదని, అందుకే అటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ' ఆరోజున ఘటనకు ఢిల్లీ పోలీసులనే నిందించాలి. ఆ సమయంలో అసలు వారు చేస్తున్నారు? ఇది పూర్తిగా నిఘావర్గాల వైఫల్యం' అని విమర్శించారు. రైతులు అనే వారు దేశ ఆస్తి అని, అటువంటి వారిపై దేశద్రోహులుగా ముద్రవేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

# విత్తన కేంద్రాల అభివృద్ధికి చర్యలు

### అంతరించిపోతున్న పంటలపై రైతులకు అవగాహన

హైదరాబాద్,జనవరి29(ఆర్ఎన్ఎ): రాష్ట్రాన్ని విత్తన కేంద్రంగా మార్చుకోవడానికి సీఎం కేసీఆర్ పలు చర్యలు తీసుకొంటున్నారు. విత్తన ఉత్పత్తి విషయంలో తెలంగాణ జిల్లాలు అగ్రస్థానంలో నిలబడి ఎక్కువ మంది రైతులు విత్తన ఉత్పత్తిలో పాల్గొనేలా కార్యాచరణ చేస్తున్నారు. ఇకపోతే నానాటీకీ అంతరించి పోతున్న ఆవులను సంరక్షించుకొంటే ఎన్నో లాభాలు ఉన్నాయని, ఒక్క ఆవు పేడ, మూత్రంతో దాదాపు 25 నుంచి 30 ఎకరాలను సాగుచేయవచ్చునని, దీంతో సాగుచేసిన పంటలు ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయని వ్యవసాయ నిపుణులు తెలిపారు. అంతర పంటల ద్వారా వచ్చే లాభంతో ప్రధాన పంట ఖర్చులు తీరిపోతాయి. ప్రధాన పంట నుంచి వచ్చే సంపాదన అదనపు సంపాదన అవుతుంది. ఏక పంటలు సాగుచేయకుండా మిశ్రమ పంటలను సాగుచేస్తే కనీసం 20 రకాల పంటలు వేసుకొవచ్చు. వ్యవసాయంలో బీజామృతం, జీవామృతం, ఘనజీవామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, దశపర్ని కషాయం, సప్త దాన్యాంకుర కషాయం, ఆచ్ఛాదన, వాప్స వంటి పద్ధతుల్లో ప్రకృతి వ్యవసాయం చేసుకోవచ్చన్నారు. ఈ పద్ధతిలో మామిడి, కొబ్బరి, చింత, శీతాఫలం, దానిమ్మ, ఆముదంతో పాటు పసుపు, చెరకు, మొక్క జొన్న, వరి పంటలను పండించవచ్చని తెలిపారు. ప్రసుత్తం విత్తన ఉత్పత్తికి రైతులతో ఒప్పందాలకు కంపెనీల ప్రతినిధులు సుముఖత వ్యక్తం చేశారు. వరి, మొక్కజొన్నకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తారు. మరికొంత విస్తీర్ణంలోనూ పంటలు వేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు.రైతులు లాభాలు ఆర్జించేందుకు ప్రోత్సాహం అందించాలని విత్తన కంపెనీలకు ఇటీవల మంత్రి పోచారం సూచించారు. విత్తన ఉత్పత్తి చేసే రైతులు అధిక లాభాలను ఆర్జించేలా వారిని ప్రోత్సహించాల్సిన అవసరముందని అన్నారు. రాష్ట్రాన్ని విత్తన కేంద్రంగా మార్చాలన్న లక్ష్యంతో సీఎం అనేక చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఇటీవల విత్తన కంపెనీల ప్రతినిధులతో సమావేశమయి చర్చించారు. దీనికితోడు ఇంజినీరింగ్ విద్యార్థులు యాంత్రికసాగుపై దృష్టి సారించి అధిక లాభాలు వచ్చేలా కొత్త పద్ధతులు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. పాశ్చాత్య దేశాల్లో యాంత్రికసాగు చేస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధిస్తున్నారు. యాంత్రిక సాగుపై దృష్టిసారించి అధిక లాభాలు వచ్చే కొత్త పద్ధతులు రూపొందించాలని పిలుపునిచ్చారు. పాలీహౌస్ సాగులక్ష్యం పెంచాలని నిర్ణయించారు. గత ప్రభుత్వాలు ప్రాజెక్టులు నిర్మించకపోవడంతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆ పాపం వారిదేనన్నారు. దేశంలో తొలిసారిగా పాలీహౌస్ సాగును హర్యానాలో ప్రారంభించారని, ఏడాదికి 150 ఎకరాల్లో సాగు చేస్తే.. తెలంగాణలో వేయిఎకరాల్లో సాగైందని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. మెదక్,నిజామాబాద్ జిల్లాల్లో పాలీహౌస్ సాగుచేస్తూ బాగా సంపాదిస్తున్నారని చెప్పారు. దీంతో కూరగాయలు, పళ్లు పండించవచ్చిన అంటున్నారు. సిఎం కెసిఆర్ కూడా కూరగాయల సాగుకు ప్రోత్సాహం ఇవ్వనున్నట్లు వంటిమామిడి పర్యటన సందర్భంగా తెలిపారు.

# ఉమ్మడి జిల్లాలో జోరుగా మిషన్ కాకతీయ పనులు

### చేపట్టిన పనుల పూర్తితో ప్రథమ స్థానంలో నిలిచే అవకాశాలు

ఖమ్మం,జనవరి29(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకంలో భాగంగా చేపట్టిన చెరువుల పునరుద్ధరణ పనులు ఉమ్మడి జిల్లాలో జోరుగా సాగాయి. దీంతో ఇటీవలి వర్షలకు చెరువుల జలకళను సంతరించుకున్నాయి. నాలుగో దశ మిషన్ కాకతీయ పనుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లా.. పనుల మంజూరులో ప్రథమ స్థానంలో ఉంది. మిషన్ -4లో ఉమ్మడి ఖమ్మాన్ని రాష్ట్రంలో ప్రథమ వరుసలో నిలిపేలా జిల్లా ఇరిగేషన్ శాఖ ప్రణాళికబద్ధంగా ముందుకు సాగింది. మంత్రి పువ్వాడతో పాటు ప్రజాప్రతినిధులు, కలెక్టర్ రోజువారీ సమీక్షలతో మిషన్ కాకతీయ పనులు ఈ ఏడాది వేగవంతంగా పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. అవిభక్త ఖమ్మం జిల్లాలో 383 చెరువు పనులను ప్రారంభించేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి ఆమోదం పొందారు. వివిధ ఫేజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే తొలి స్థానంలో నిలిచింది. మిగిలిన పనులను కూడా ఈ ఏడాది ఏప్రిల్ లోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ముందస్తుగానే అంచనాలు తయారు చేసి పరిపాలనా అనుమతులను సాధించగలిగారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో ఆర్ఆర్ఆర్ పథకం కింద 56 పనులకు గాను రూ.73 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో ఖమ్మం జిల్లాలో 10 పనులు ఉండగా వీటికి రూ.22 కోట్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 46 పనులకు గాను రూ.51 కోట్లు మంజూరయ్యాయి. ఈ ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా ఉంచబోతున్నాం. నిరుడు చేపట్టిన పనుల్లో పెండింగ్‌లో ఉన్న వాటిని కూడా ఈ మార్చి, ఏప్రిల్‌లో పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నామని అధికారులు వివరించారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించాలనే బృహత్తరమైన నిర్ణయం తీసుకుంది. అనుకున్నదే తడవుగా మిషన్ కాకతీయ అనే పథకం పేరుతో చెరువుల్లో పేరుకుపోయిన పూడికను తీసేందుకు నిర్ణయించింది. చెరువుల్లో పూడికతీత వల్ల వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలని, అదేవిధంగా భూగర్భ జలాలు పెంపొందించాలని, రైతుల పొలాల్లో చెరువు మట్టిని తోలడంతో పంట భూములు బలంగా ఉండి పంట దిగుబడి మరింతగా రావాలని, దీంతో రైతులు ఆనందంగా ఉంటారనే సదుద్దేశంతో ఈ మిషన్ కాకతీయ పథకానికి రూపకల్పన చేసింది. అవిభక్త జిల్లాలో 4517 చెరువులు ఉండగా ఈ ఐదు సంవత్సరాలలో ఈ చెరువులన్నింటిలో పనులు పూర్తిచేసేలా ఇరిగేషన్ అధికారులు రూపొందించారు. ఒక్కొక్క సంవత్సరం 20 శాతం చెరువుల పనులు పూర్తయ్యేలా ప్రణాళికలను తయారు చేశారు. దశాబ్దాలుగా ఆదరణకు నోచుకోని చెరువులకు మిషన్ కాకతీయ ద్వారా పూర్వ వైభవం సంతరించుకుంటుందని, తద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని భద్రాద్రి జడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య అన్నారు. మిగిలిన పునరుద్ధరణ పనులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఎకరాకు సాగునీరు అందించడంతోపాటు పెట్టుబడిగా ఎకరాకు రూ.5వేలు చొప్పున సాయం అందించడం గొప్ప విషయమన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలోని కొన్ని చిన్ననీటి వనరుల్లోకి కూడా గోదావరి జలాలు మళ్లించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుత పునరుద్ధరణ పనులు పక్కాగా చేయించుకుంటే చెరువులు జలకళను సంతరించు కున్నాయని, ప్రతి ఏటా ఎటువంటి అవాంతరాలు లేకుండా ఖరీఫ్ సాగును సంతోషంగా చేసుకునే వెసులుబాటు కలుగుతదన్నారు. చెరువుల పునరుద్ధరణ పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఇటువంటి పనులు భవిష్యత్‌లో మళ్లీ వచ్చే అవకాశం ఉండదన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు రైతులంతా సంఘటితంగా చెరువుల పునరుద్ధరణ పనులను పర్యవేక్షించుకోవాలన్నారు. చెరువులో పేరుకుపోయిన పూడిక మట్టిలో విలువైన సేంద్రియ ఎరువులు మిళితమై ఉంటాయని, ఆ మట్టిని చేనులోకి తరలించుకుంటే వచ్చే లాభాలు అద్భుతంగా ఉంటాయన్నారు. మట్టి తోలడం వల్ల పెట్టుబడిభారం కూడా తగ్గుతుందన్నారు. పూడిక మట్టిని చేనులోకి తరలించే కార్యక్రమంలో రైతులంతా సమష్టిగా పాల్గొనాలన్నారు. ప్రతి చెరువుకు ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేసుకొని పునరుద్ధరణ పనులతోపాటు పూడిక మట్టి తరలింపు పనులను పర్యవేక్షించుకోవాలన్నారు.

# రాష్ట్రంలో పటిష్టంగా రవాణా వ్యవస్థ: మంత్రి పువ్వాడ

ఖమ్మం,జనవరి29 (ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో రవాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా బస్సు రవాణా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు చెప్పారు. ఖమ్మంలో నిర్మాణంలో ఉన్న నూతన బస్టాండ్ పనులను మంత్రి పరిశీలించారు. ప్రజలకు అవసరాలకు అనుకూలంగా సకల సౌకర్యాలతో నూతన నిర్మాణాన్ని చేపడ ుతున్నామని తెలిపారు. రూ.25 కోట్లతో ఈ బస్టాండ్‌ను నిర్మిస్తున్నారు. అనంతరం సంబంధిత అధికారులో సమీక్ష నిర్వహించారు.

## గ్రామాల్లో తూకంలో మోసం

### అదనంగా కిలో తరుగు పేరుతో దోపిడీ

నల్లగొండ,జనవరి29(ఆర్ఎన్ఎ): లైసెన్సు లేకుండా గ్రామాల్లో వ్యాపారులు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో రెండుమూడు సార్లు తహసీల్దారు కార్యాలయానికి పిలిపించి కిలో తరుగుతోనే కాంటాలు వేసుకోవాలని సూచించినా ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అన్నదాత ఆరుగాలం కష్టించి పండించిన పంటను వ్యాపారులు కిలో తరుగుతో దోచేస్తున్నారు. వ్యాపారులు పాత పద్ధతిలోనే తరుగు తీసుకుంటు న్నారు. కిలో తరుగు వల్ల ఎకరానికి బస్తా తేడా వస్తుంది. ఎరువు కట్ట ఖరీదు నష్టపోతున్నామని అన్నారు. ఇక్కడి వ్యాపారులు రెండు కిలోలు తూకం అదనంగా వేసుకుని మిర్యాలగూడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, కోదాడ వంటి పట్టణాలలో కిలో తరుగుతోనే అమ్ముతున్నారు. పట్టుపడినా కేసులు లేకుండా పైరవీలు చేసుకుని వ్యాపార దందా సాగిస్తున్నారు.ఈ పరిస్థితిలో మార్పు తేవాలని ఏటా సీజన్‌లో అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇస్తున్నా మార్పులేదు. ఇలా ఏటా రెండు సీజన్‌లలో రైతులు సుమారు కోట్ల మేర దోపిడీకి గురువుతున్నారు. తరుగుపేరుతో రైతులను దోచేస్తున్నారు. ఇలా ఒక్కో రైతు సగటున ఎకరానికి రూ.750 నుంచి రూ.850 వరకు నష్టపోతున్నాడు. ప్రధాన పట్టణాలలో మిల్లులు ఉన్న చోట తరుగు విధానం లేదు. కేవలం కిలో తరుగుతోనే కాంటాలు జరుగుతున్నాయి.సంచితో కాంటా వేస్తే.. బస్తా బరువు కింద అదనంగా కిలో తూకం వేయాలి.వరికోత యంత్రాలతో పనులు చేస్తున్నందున మట్టి, చెత్తా లేకుండా శుభ్రంగా వస్తున్నాయి. తరుగు తీయాల్సిన అవసరం లేదు.

## వ్యవసాయానికి వడ్డీలేని రుణమివ్వాలి

మెదక్,జనవరి29(ఆర్ఎన్ఎ): రాష్ట్రవ్యాప్తంగా రైతులు వడ్డీ వ్యాపారుల నుంచి అప్పులు తీసుకుని పంటలు సాగు చేస్తార

# కాళేశ్వరంతో మారుతున్న దశ

## దుర్భిక్ష ప్రాంతాలకు సాగునీరు

కరీంనగర్,జనవరి29(ఆర్ఎన్ఎ): దేవాదుల కంటే పదింతల పెద్దదైన కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు ప్రభుత్వం రేయింబవళ్లు పనిచేయిస్తున్నదని ఎమ్మెల్యే సతీష్ చెప్పారు. రైతును రాజు చేయడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ఎకరాకు రూ.5వేలు అందించేందుకు నిర్ణయించాక రైతులు ఆసరా వచ్చిందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్, టీడీపీ అడ్డుకునేందుకు రైతులను రెచ్చగొట్టి హైకోర్టులో, గ్రీన్ ట్రిబ్యూనల్‌లో కేసులు వేయించాయని ఆయన ఎద్దేవా చేశారు.దేవాదుల కంటే పదింతల పెద్ద ప్రాజెక్టు అయిన కాళేశ్వరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు రాత్రింబవళ్లు పనిచేయిస్తున్నామని చెప్పారు. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో దేవాదులను 16ఏళ్లు నిర్మిస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 16నెలల్లో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ముందుకు పోతుంటే ప్రతిపక్షాలు అడ్డుకునేందుకు రైతులను రెచ్చగొట్టి హైకోర్టులో, గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేశాయని అన్నారు. రాబోయే మరో 20 ఏళ్లు టీఆర్ఎస్ ప్రభుత్వమే రాష్ట్రంలో అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఉద్యమ నేత కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలువబోతోందని అన్నారు. దుర్భిక్ష ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు తరలిస్తామని కెసిఆర్ చెప్పడమే గాకుండా ఆ మేరకు పనులు చేయిస్తున్నారని తెలిపారు. గోదావరిపై మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్నప్రాజెక్టు పూర్తయితే 200 టీఎంసీల నీటిని సాగు, తాగునీటికి అందించొచ్చని ఆయన స్పష్టం చేశారు. గోదావరి నదిపై మేడిగడ్డ వద్ద నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయి 200 టీఎంసీల నీటిని వినియోగంలోకి తెస్తే ఉత్తర తెలంగాణలో భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఏడాదిలో రెండు పంటలకు ఢోకా ఉండదని అన్నారు. రుణ మాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, ఎరువులు, విత్తనాలకు పెట్టుబడులతో ఓపీ, బీసీ, ఎస్సీ అనే తేడా లేకుండా రైతును రైతుగా కుల, మత బేధాలు లేకుండా సీఎం కేసీఆర్ ఎకరాకు రెండు పంటలకు రూ.పదివేలు పెట్టుబడుల కోసం చెల్లించడం దేశంలో ఎక్కడా లేదన్నారు.

# దేశంలో వేగంగా కరోనా వ్యాక్సినేషన్

## పదిలక్షల మందికి వేసిన దేశంగా భారత్ రికార్డు

న్యూఢిల్లీ,జనవరి29(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు ప్రారంభించిన కొవిడ్ వ్యాక్సినేషన్ పక్రియ జోరుగా సాగుతున్నది. 10 లక్షల మందికి వేగంగా వ్యాక్సిన్ అందించిన దేశంగా భారత్ కొత్త రికార్డును నెలకొల్పింది. కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు రెండు రకాల వ్యాక్సిన్లు ఇచ్చేందుకు భారత ప్రభుత్వం అనుమతించింది. జనవరి 16 నుంచి దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ పక్రియ ప్రారంభం కాగా.. ఇప్పటివరకు దాదాపు 25 లక్షల మందికి వ్యాక్సిన్ ఇచ్చినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

వ్యాక్సిన్ వేయడం ప్రారంభించిన తొలి ఆరు రోజుల్లోనే భారతదేశం వ్యాప్తంగా మిలియన్ మందికిఅందించారు. 10 లక్షల మందికి వ్యాక్సిన్ వేసేందుకు అమెరికాకు 10 రోజులు, స్పెయిన్‌కు 12 రోజులు, ఇజ్రాయెల్‌కు 14 రోజుల సమయం పట్టగా.. బ్రిటన్ 18 రోజులు, ఇటలీ 19 రోజులు, జర్మనీ 20 రోజులు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 27 రోజుల సమయాన్ని తీసుకున్నారని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేశ్ భూషన్ తెలిపారు. వ్యాక్సినేషన్ పక్రియను విజయవంతంగా చేపట్టడంలో రాజస్థాన్, ఒడిశా, హర్యానా, తెలంగాణ రాష్ట్రాలు ముందంజలో ఉండగా.. ఈ రాష్ట్రాల్లో 35 శాతం కరోనా హెల్త్‌కేర్ వర్కర్లకు వ్యాక్సిన్ అందించారని ఆయన వెల్లడించారు. ఢిల్లీ, మహారాష్ట్రల్లో కూడా విజయవంతంగా వ్యాక్సిన్ ఇస్తున్నప్పటికీ పక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. తమిళనాడు, ఢిల్లీ, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలలో ఇప్పటివరకు 21 శాతం వ్యాక్సినేషన్ పూర్తయిందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, జనవరి 28 నాటి దేశవ్యాప్తంగా 25,07,556 మందికి కొవిడ్ వ్యాక్సిన్లు వేశారు. కాగా, ప్రస్తుతం దేశంలో కేవలం 1,75,000 కేసుల మాత్రమే నమోదై ఉన్నాయి. కేరళలో 72 వేలు, మహారాష్ట్రలో 44 వేల కేసులు ఇంకా యాక్టీవ్‌గా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

# లాజిస్టిక్ హబ్‌తో నిరుద్యోగులకు ఉద్యోగాలు

## భూములు ఇచ్చిన రైతులను ఆదుకుంటాం

## బాటసింగారంలో లాజిస్టిక్ హబ్‌ను ప్రారంభించిన కెటిఆర్

రంగారెడ్డి,జనవరి29(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని మంత్రి కెటిఆర్ అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అందుకు కావాల్సిన అన్ని సదుపాయాలు హైదరాబాద్‌లో ఉన్నాయని చెప్పారు. జిల్లాలోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలో నిర్మించిన రాష్ట్రంలోనే అతిపెద్ద లాజిస్టిక్ పార్కును రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ గురువారం ప్రారంభించారు. హెచ్ఎండీఏ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఈ లాజిస్టిక్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ఇందిరాపార్క్ దగ్గర ధర్నాలు చేసేవారని గుర్తుచేసిన మంత్రి తెలంగాణ వచ్చినంక కరెంట్ సమస్యలు పూర్తిగా తొలగిపోయినట్లు వెల్లడించారు. పారిశ్రామిక రంగాలకు నిరంతరం కరెంట్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. బాట సింగారం లాజిస్టిక్ హబ్‌తో స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని మంత్రి తెలిపారు. లాజిస్టిక్ హబ్‌కు భూమిని ఇచ్చిన బాటసింగారం గ్రామస్తులకు ఒక్కొక్కరి 120 గజాల చొప్పున భూమిని కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఇబ్రహీంపట్నంలో మరిన్ని పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు. ఫార్మా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే కాలుష్యం పెరుగుతుందని కొందరు విషప్రచారం చేస్తున్నారు. ఆధునిక టెక్నాలజీతో పరిశ్రమల కాలుష్యాన్ని అరికడతామని తెలిపారు. సీఎం కేసీఆర్ కృషితో హైదరాబాద్ నగరంలో తాగునీటి సమస్య తీరింది. 2048 వరకు హైదరాబాద్‌లో తాగునీటి సమస్య ఉండదన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు హైదరాబాద్‌లో అన్ని మౌలిక సదుపాయాలున్నాయన్నారు. ఇక్కడ తయారయ్యే వస్తువుల ఎగుమతికి ట్రాన్స్‌పోర్టు, గోదాంల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచండి.. ప్రజలకు అండగా ఉంటామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులపట్ల వివక్ష తగదు

గుంటూరు,జనవరి29(ఆర్ఎన్ఎ): గ్రామ పంచాయతీల్లో అనేక ఏళ్ల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఏనాటికైనా తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ అవుతాయని ఆశగా ఉన్న వారికి ప్రతి ఏటా నిరాశే ఎదురవుతుందన్నారు. పాలకపార్టీలు ఎన్నికల్లో రెగ్యులరైజ్ చేస్తామని వాగ్దానం చేసి ఎన్నికల తర్వాత హామీలు గాలికొదిలేస్తున్నారని విమర్శించారు.గ్రామాల్లో రోడ్లు శుభ్రం చేయటం, మలినాలు తొలగించటం, మంచినీటి సరఫరా, వీధి దీపాల రిపేర్లు తదితర విభాల్లో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న వర్కర్లను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని యూనియన్ జిల్లా కార్యదర్శి జి.పుల్లారావు అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని, కరెంటు బిల్లులు పెరుగుతున్నాయని, కానీ వర్కర్ల వేతనాలు మాత్రం పెరగట్లేదన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ పంచాయతీ కార్మికులకు అభద్రత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినా ఇప్పటి వరకూ ఆవి ఆచరణ రూపం దాల్చలేదన్నారు. జిల్లాలో బకాయి వేతనాలు ఒకేసారి ఇవ్వట్లేదన్నారు. కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనియెడల పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు.

# ఉపాధి కూలీలకు దక్కని హామీ

అనంతపురం,జనవరి29(ఆర్ఎన్ఎ): తక్కువ కూలీ ఇస్తున్నందు వల్ల కూలీలు ఉపాధి పనులపై ఆసక్తి చూపట్లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ లక్ష్యాన్ని నీరుగార్చుతున్నాయని అన్నారు.అందుకే వలసబాట పట్టారని అన్నారు. పని కల్పించని పక్షంలో భృతి చెల్లించాల్సి ఉన్న ఎక్కడా అమలు కావడం లేదన్నారు. చేసిన పనికి, పలుగు, పార, మంచినీటికి ఎంత బిల్లు వచ్చిందో తెలుసుకోవటానికి స్లే ప్లిప్పులు కూడా ఇవ్వట్లేదన్నారు. పని చేసిన కూలీలకు 15 రోజుల్లోగా కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి బకాయిలు విడుదల కావట్లేదని, రెండు నెలల నుండి జిల్లాలో కూలి చెల్లించలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజువారీ కూలి చెల్లించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు పనులు లేని సమయంలో పని కల్పించేందుకు వామపక్షాల ఒత్తిడి ఫలితంగా ఉపాధి హామీ చట్టం వచ్చిందన్నారు. కానీ ప్రభుత్వాలు కూలీలకు పనిదినాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. వంద రోజుల పనిదినాలు కల్పిస్తున్న వారి సంఖ్య అమలు కావడం లేదన్నారు. పనిదినాల కల్పన కంటే మెటీరియల్ కాంపోనెంట్ వినియోగానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు.

# ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

## మే 1 నుంచి 19 వరకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

హైదరాబాద్,జనవరి29(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్ గురువారం విడుదలైంది. మే 1 నుంచి 19 వరకు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. మే 2 నుంచి 20 వరకు ఇంటర్ సెకండియర్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 1న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్ష, ఏప్రిల్ 3న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు, ఏప్రిల్ 7 నుంచి 20 వరకు ఇంటర్ ప్రాక్టికల్స్ ఉంటాయని ఇంటర్ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు మే 17 నుంచి నిర్వహించే అవకాశం ఉంది.

# పాలమూరు మార్కెట్లలో నిబంధనలకు పాతర

## దడవాయి పేరుతో నష్టపోతున్న రైతాంగం

మహబూబ్‌నగర్,జనవరి29 (ఆంఎన్ఎ): రైతుల సంక్షేమమే ధ్యేయమని కొలువుదీరిన మార్కెట్ పాలక వర్గాలు వారి కళ్లెదుటే రైతులు దగాకు గురవుతున్నా పట్టించుకోవటం లేదు. కమిషన్ ఏజంట్లు దడవాయి ఛార్జీలను రైతులతోనే కట్టించుకుంటూ నిలువు దోపిడీ చేస్తున్నారు. మార్కెటింగ్ అధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కొనుగోలు దారులే దడవాయి ఛార్జీలు చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా అమలు కావడం లేదు. గద్వాల, జడ్చర్ల, పాలమూరు, నారాయణపేట, కొస్గి, పెబ్బేరు, మదనాపురం, నాగర్‌కర్నూలు తదితరాల తోపాటు మొత్తం 17 వ్యవసాయ మార్కెటు యార్డులు ఉన్నాయి. ప్రతి రోజు ఒక్కో మార్కెట్ యార్డుకు సీజన్‌లో 5వేల నుంచి 6వేల బస్తాల వరకు వరి, ఆముదం, వేరుసెనగ, ఇతర పప్పు ధాన్యాలు వస్తుంటాయి. జిల్లాలోని మొత్తం మార్కెటు యార్డుల పరిధిలో రోజుకు సగటున 50వేల బస్తాల వరకు రైతులు వివిధ పంటలను అమ్ముతున్నారు. ఈ లెక్కన ఏటా ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతులు దడవాయి ఛార్జీల రూపంలో కోట్లలో నష్టపోతున్నారు. వ్యాపారులే దడవాయి ఛార్జీలు చెల్లించాలన్న నిబంధన ఉన్నా దాన్ని అమలుచేయక పోవటంతో రైతులు నష్టపోతున్నారు. దడవాయి ఛార్జీలు వ్యాపారులే చెల్లించాలన్న నిబంధన ఉంది. ఉమ్మడి జిల్లాలోని అన్ని మార్కెట్లలో ఈ నిబంధన అమలు కావటం లేదు. ఇప్పటికీ రైతుల నుంచే దడవాయి ఛార్జీలను వసూలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేయటంపై రైతులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని మార్కెటింగ్ అధికారులు చెప్పి తప్పించుకుంటున్నారు. ప్రతి బస్తా తూకం వేసినందుకు రైతుకు ఇచ్చే సొమ్ములో రూ. 3.30 కోత విధించి దడవాయిలకు ఇస్తున్నారు. ఇదేమని అడిగిన రైతులకు అసలు తక్‌పట్టే ఇవ్వకుండా తెల్లకాగితం మీద రాసి చేతిలో పెట్టి పంపిస్తున్నారు. కోనుగోలుదారులతో ఉన్న సాన్నిహిత్యం తో పాలకవర్గాలు కూడా నోరుమెదపటం లేదు. వాటిని అమలు చేయకుండా వ్యాపార వర్గాలకు కొమ్ము కాస్తున్నారు. ఫలితంగా రెక్కల కష్టమైన పంటను అమ్ముకునేందుకు వచ్చిన అన్నదాతలే దడవాయి ఛార్జీలు చెల్లించాల్సి వస్తోంది. ఇలా ఉమ్మడి జిల్లాలో యథేచ్ఛగా దోపిడీ జరుగుతుంటే రైతులు ఏటా కోట్లల్లో నష్టపోతున్నారు. వ్యవసాయ మార్కెట్‌కు రైతు తెచ్చిన ధాన్యాన్ని కమీషన్ ఏజంటు ద్వారా వ్యాపారులు కొనుగోలు చేస్తుంటారు. టెండరు పద్ధతిలో ధాన్యం కొనుగోలు చేశాక బస్తా తూకం వేయటం కోసం దడవాయిలకు ఇచ్చే ఛార్జీలు కొనుగోలుదారులే చెల్లించేలా ఉత్తర్వులు ఉన్నాయి. రైతుల నుంచి దడవాయి ఛార్జీలు వసూలు చేయరాదని నిబంధన ఉన్నా కొనుగోలుదారులు, కమిషన్ దారులు, అధికారులు కుమ్మక్కై అమలు చేయటం లేదు. అసలు రైతులకు ఈ నిబంధన ఉందన్న అవగాహన కూడా లేదు. అవగాహన కల్పించాల్సిన, నిబంధనను అమలు చేయాల్సిన అధికారులు బాధ్యతను విస్మరిస్తున్నారు. పాలకవర్గాలు కూడా పట్టించుకోకపోవటం శోచనీయం. ప్రభుత్వం రైతుల మేలు కోసం చేసిన నిబంధనను కచ్చితంగా అమలు చేసేలా మార్కెటు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# విద్యాశాఖ ఆదేశాలతో సిద్ధమవుతున్న పాఠశాలలు

## శానిటైజేషన్..మరుగుదొడ్లు..పరిశుభ్రతకు పెద్దపీట

## ప్రైవేట్ పాఠశాలల శానిటైజేషన్‌పై పర్యవేక్ష కరవు

## అసలు విషయాలు తెలియాలంటే 1వరకు ఆగాల్సిందే

హైదరాబాద్,జనవరి29(ఆర్ఎన్ఎ): విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 9, 10 తరగతుల విద్యార్థులకు ఫిబ్రవరి 1నుంచి పాఠశాలలు ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. దీనికి అనుగుణంగా జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. అలాగే ప్రైవేట్ పాఠశాలలు కూడా సిద్ధం అవుతున్నాయి. పాఠశాలలను శుభ్రం చేసి కరోనా సోకకుండా శానిటైజేషన్ చేసే పనులు జిల్లాల్లో చురుకుగా సాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణలో ఇవి సాగుతున్నాయి. అయితే ఇదే దశలో ప్రైవేట్ విద్యాసంస్థలను పర్యవేక్షించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పరిస్థితులు పూర్తిగా చక్కబడిన తర్వాతే 1నుంచి 8 తరగతి విద్యార్థులను పాఠశాలకు అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మే17 నుంచి పదో తరగతి పరీక్షలు నిర్వహిం చాలని యోచిస్తున్న దరిమిలా విద్యార్థులకు ప్రత్యక్ష బోధన లేకపోతే ఇబ్బందులు పడకూడనే ఉద్దేశ్యంతో పాఠ శాలలు ప్రారంభించక తప్పడం లేదని విద్యాశాఖ చెబుతోంది. కరోనా ఇంకా కొనసాగు తున్న పరిస్థితుల్లో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపించేందుకు సంకోచిస్తున్నారు. అయితే తల్లిదండ్రులు అంగీకరించిన పక్షంలోనే విద్యార్థులను అనుమతించాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అధికారులకు స్పష్టీకరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు సాగుతు న్నాయి. ప్రైవేట్‌లో పాఠశాలలపై పర్యవేక్షణ ఉండాలని, ఫీజుల నియంత్రణ ఉండాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. అయితే పరిమిత సంఖ్యలోనే విద్యార్థులను స్కూళ్లకు పంపేందుకు తల్లిదండ్రులు సమ్మతిస్తున్నారు. ప్రస్తుతం తల్లిదండ్రులు తమ పిల్లలను పంపిం చేందుకు కొంత విముఖత ప్రదర్శిస్తున్నా పాఠశాలలు ప్రారంభమైన తర్వాత పరిస్థితుల్లో మార్పు వస్తుందని ఉపాధ్యాయులు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లోని ఆయా మండలాల్లో పాఠశాలల వారీగా జరుగుతున్న ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి1 నుంచి ప్రారంభం కానున్న విద్యార్థుల హాజరు శాతంపై మీమాంస నెలకొంది. అధికార యంత్రం గం విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా కొవిడ్ నియంత్రణ చర్యలను పటిష్టంగా అమలు చేయనుంది. ముఖ్యంగా ఇప్పటికే పాఠశాలల శానిటైజేషన్ పక్రియ ముమ్మరంగా సాగుతోంది. ప్రతి పాఠశాలలో విధిగా విద్యా ర్థులకు శానిటైజర్లు,చేతులు శుభ్రం చేసుకు నేందుకు నీరు, మరుగుదొడ్లు,మూత్రశాలల ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాదు తరగతులకు హాజరయ్యే విద్యార్థులు విధిగా కొవిడ్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించనున్నారు. తరగతి గదుల్లోనూ ప్రతి విద్యార్థికి మధ్య ఆరు అడుగుల దూరం ఉండేలా సీటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో తరగతి గదిలో గరిష్ఠంగా 40మంది విద్యార్థులు మాత్రమే కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే ఒక బెంచీపై కేవలం ఇద్దరు విద్యార్థులకు మాత్రమే స్థానం కల్పిస్తున్నారు. ఇక మధ్యాహ్నం భోజన సమయంలోనూ ఒకే దగ్గర చేరకుండా నిర్దేశిత సంఖ్యల ప్రకారమే కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మారుమూల మండల గ్రామాల్లో ఆయా తరగతి గదుల్లో పూర్తి స్థాయిలో పారిశుద్ధ్య పనులు నిర్వహించడం లేదు. ఫిబ్రవరి 1న పాఠశాలలు ప్రారంభమైతే విద్యార్థులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంటుందని అంటున్నారు.

# కేరళ తరహాలో పిజి విద్యార్థులకు స్టయిఫెండ్ ఇవ్వాలి

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలను కట్టడి చేయాలి

## మంత్రి సబితను కలిసి వినతిపత్రం సమర్పించిన ఎస్ఎఫ్ఐ బృందం

హైదరాబాద్,జనవరి29(ఆర్ఎన్ఎ): కేరళ తరహాలో రాష్ట్ర ప్రభుత్వం ఫెలోషిప్స్ అందించాలని తెలంగాణ రాష్ట్రంలో పి.జీ.,పి.హెచ్.డి చదువుతున్న ప్రతి విద్యార్థికి స్టయిఫండ్ అందించాని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. పి.జీ. విధ్యార్థికి నెలకు రూ:5000/- పి.హెచ్.డి విద్యార్థికి నెలకు రూ: 20,000/- ఇవ్వాలన్నారు. విద్యాసంస్థల ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వమే ఉచితంగా మాస్కులు, శానిటైజర్స్ అందించాలని, యూనివర్శిటీలకు వైస్ ఛాన్సలర్ లను నియమించాలని తదితర డిమాండ్లతో భారత విధ్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రితో ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర అధ్యక్ష్యా,కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజులు మాట్లడుతు రాష్ట్రంలో కరోనా కారణంగా చాలా మంది పేద విద్యార్థులు ఉన్నతవిద్యకు దూరమైయ్యే పరిస్థితి ఉందని దానికోసమే కేరళ తరహాలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో సాయం అందించాలని కోరారు. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన జీ.వో.నెం: 46 ను అనేక కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థి తల్లిదండ్రులను ఫీజులకోసం తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని రాష్ట్రంలో అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కరోనా తర్వాత విద్యాసంస్థలు ప్రారంభిస్తుండడంతో అన్ని విద్యాసంస్థలలో ప్రభుత్వమే ఉచితంగా మాస్కులు, శానిటైజర్స్ హ్యాండ్ వాస్ కోసం సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ,పౌష్టికాహారంను మధ్యాహ్నం భోజనంలో అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ గాడి తప్పుతుందని ప్రభుత్వం విధ్యరంగాని అభివృద్ధి చేయడానికి రానున్న రాష్ట్ర బ్జడెట్లో అధిక శాతం నిధులు కేటాయించాలని కోరారు. యూనివర్శీటీలలో గత కొంతకాలంగా ఇన్చార్జ్ వి.సి.లే దిక్కయ్యారని తక్షణమే వి.సి.లను నియమించాలనారు.కొత్తగా కళాశాలలో దూర ప్రాంతాల నుండి చదువుకు వస్తున్న విద్యార్థులకు హస్టల్స్ సదుపాయం కల్పించాలని అడ్మిషన్లు ఇవ్వడం లేదని దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హస్టల్ సీటు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. స్పందించిన మంత్రి మాట్లడుతు ఫిబ్రవరి రెండవ వారంలో వి.సిలను నియమిస్తామని ,అధిక ఫీజులు తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తే తగు చర్యలు ఆయా విద్యాసంస్థలపై తీసుకుంటామని ,ఫెలోషిప్స్ అందించే విషయాని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామి తెలిపారు.

# త్వరలోనే నిరుద్యోగ భృతి ప్రకటన

## 50వేల ఉద్యోగాల భర్తీ పక్రియననూ పూర్తి చేస్తాం

## కరెంట్ కోతలను లేకుండా చేసిన ఘనత కెసిఆర్‌దే

## బండ సంజయ్, ఉత్తమ్‌లు నోరు అదుపులో పెట్టుకోవాలి

## మా సహనానికీ ఓ హద్దు ఉంటుంది

## విద్యుత్ ఉద్యోగలు సమావేశంలో మంత్రికెటిఆర్

హైదరాబాద్,జనవరి29(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలోనే నిరుద్యోగ భృతి ప్రకటించవచ్చు అని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నిరుద్యోగులకు శుభవార్త చెప్పారు. సీఎం కేసీఆర్ త్వరలోనే నిరుద్యోగ భృతి ప్రకటించవచ్చన్నారు. ఇప్పటికే లక్ష 31 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లుగా తెలిపారు. త్వరలోనే మరో 50 వేల ఉద్యోగాల భర్తీ పక్రియను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల కృషితో రాష్ట్రంలో 7 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని 14 వేలకు పెంచగలిగినట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో ప్రస్తుతం ఎక్కడా కరెంట్ సమస్య లేదన్నారు. భవిష్యత్తులో ఇక కరెంట్ పోదని ఖచ్చితంగా చెప్పగలమన్నారు. గతంలో అన్ని రంగాలకు కరెంట్ సమస్య తీవ్రంగా ఉండేదన్న కేటీఆర్.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో వీటన్నింటిని అధిగమించి ముందుకెళ్తున్నట్లు చెప్పారు.

సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో తెలంగాణ రెండో స్థానంలో ఉందని కేటీఆర్ అన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. దేశంలో పరిశ్రమలకు సరఫరా కరెంట్ ఇస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణెళి మాత్రమేనన్నారు. అన్ని రంగాలకు నాణ్యమైన కరెంటు ఇస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ కార్మికుల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని కేటీఆర్ ఈ సందర్భంగా తెలిపారు. ఎక్కడా లోటులేకుండా ప్రతిరంగానికి సీఎం కేసీఆర్ న్యాయం చేశారన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. కేసీఆర్ తెలంగాణ తేకపోతే టీపీసీసీ, టీబీజేపీ అధ్యక్ష పదవులు లేవన్నారు. తమ సహనానికి హద్దు ఉంటుందన్నారు. నిన్న ఇవాళ కొంత మంది ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఒకరు టీ పీ సీ సీ, ఒక టీ బీజేపీ. ఈ టీ(తెలంగాణ)అనే పదం కేసీఆర్ పెట్టిన భిక్ష తెలంగాణ తీసుకొచ్చింది సీఎం కేసీఆర్. పెరిగిన ఆదాయం అన్ని రంగాలకు చేయూతకే అని అన్నారు. ఇలాంటి ప్రభుత్వంపై అవాకులు చెవాకులు పేలిన ఇష్టానుసారంగా మాట్లాడిన మీరు తప్పక తిప్పికొట్టాలి. రాష్ట్ర సాధనకు మీరు ఏ విధంగా ఉద్యమం చేశారో అలాగే వీటిని కూడా తిప్పికొట్టాలఅని కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతీ రంగానికి కేసీఆర్ న్యాయం చేశారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ త్

# పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి అల్లోల

ఆదిలాబాద్, జనవరి 29: ముధోల్ నియోజకవర్గం కుంటాల మండలం ఓలా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 23 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు వేదిక భవనాన్ని ప్రారంభించారు. కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్ వాడీ కేంద్ర భవనానికి, రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ గిడ్డంగుల భవన నిర్మాణాలకు శంఖుస్థాపన చేశారు.

అనంతరం రూ.10 లక్షల నిధులత రేణుక మాత ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వ్యవసాయానికి సంబంధించి, రైతులకు ఉపయోగపడే సమాచారం, ఆధునిక పద్ధతులు, వ్యవసాయ విధానం తదితర అంశాలను రైతు వేదిక ద్వారా తెలియజేసే అవకాశం ఉందన్నారు. భవిష్యత్‌లో సేద్యం ఎలా ఉండాలో వాటి ద్వారా అవగాహన కల్పిస్తామని చెప్పారు.రైతులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసేందుకు ఉపయోగించనున్నట్లు తెలిపారు. పంటలకు, గృహావసరాలకు, పరిశ్రమలకు నాణ్యమైన కరెంటు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఓలా గ్రామంలో అర్హులైన నిరుపేదలకు 45 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి ఇస్తామన్నారు. కార్యక్రమంలోముధోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ కె.విజయలక్ష్మిరెడ్డి, ఇతర ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి : శైలజానాథ్

అమరావతి, జనవరి 29 : రాష్ట్రంలోని అధికార వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పాలని ఏపీ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ అన్నారు. విజయవాడలో ఆయన మధ్యాహ్నం మీడియాతో మాట్లాడారు. కేంద్ర వ్యవసాయ చట్టాలను దేశ రైతులంతా వ్యతిరేకిస్తున్నా.. జగన్ ప్రభుత్వం మద్దతు పలకడం దారుణమని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో రైతులు వైఎస్సార్సీపీ పార్టీని ఓడించి తగిన శాస్తి చేయాలని, లేకుంటే మరిన్ని ఇబ్బందులు వస్తాయని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మోదీ కనుసన్నల్లో నడుస్తున్నదని ఆయన ఆక్షేపించారు. ఏపీ ప్రభుత్వానికి ధైర్యం ఉంటే రైతులకు మద్దతుగా కేంద్ర చట్టాలను వ్యతిరేకించాలని సవాల్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తున్నదని ప్రకటించారు. ఎన్నికలను జాగ్రత్తగా నిర్వహించాల్సిన బాధ్యత రాష్ట్ర ఎన్నికల కమిషన్‌పై ఉందని అన్నారు.

## నిమ్మగడ్డ వ్యవహార శైలిపై విజయసాయి మండిపాటు

### బాబుకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శ

విశాఖపట్టణం,జనవరి29(ఆర్ఎన్ఎ): కులపిచ్చితో ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్ కుమార్ వ్యవహరిస్తున్నారని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఎస్ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించడంలేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేత చంద్రబాబుకు అనుకూలంగా నిమ్మగడ్డ వ్యవహరిస్తున్నారని విమర్శించారు.పంచాయతీ ఎన్నికలకు పార్టీ గుర్తులుండవని చెప్పారు. మేనిఫెస్టో విడుదల చేసిన చంద్రబాబుపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.గతంలో నిమ్మగడ్డ ఏకపక్షంగా ఎన్నికలు నిలిపివేశారని విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ రహితంగా జరిగే పంచాయతీ ఎన్నికలకు మేనిఫెస్టో విడుదల చేసిన చంద్రబాబుపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విజయసాయి రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులపై చర్యలకు సిద్ధమవుతున్న ఎస్ఈసీ నిమ్మగడ్డ.. తెలుగు దేశం అధినేతపై చర్యలకు మాత్రం వెనకడుగు వేస్తున్నారని ఆక్షేపించారు. ఇదిలావుంటే ఏపీకి ప్రత్యేక హోదా కోసం పార్లమెంటులో వైకాపా పోరాడుతుందని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. దీనికోసం సవరణలు ప్రతిపాదిస్తామన్నారు. మరోవైపు పోలవరం అంచనాలపై ఆమోదానికి కూడా సవరణలు ప్రతిపాదిస్తామని చెప్పారు. గతంలో ప్రత్యేక హోదాపై కేవీపీ ప్రైవేటు మెంబర్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారని, దీనిపై చర్చ జరిగిన తర్వాత, ఆర్థిక బిల్లుగా పరిగణించి భాజపా పక్కకు తప్పించిందని అన్నారు. దీంతో లోక్‌సభలో వైకాపా మరో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. కరోనా దృష్ట్యా అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర బ్జడెట్ ఉండాలని, అవసరమైతే ఎక్కువ అప్పులు తెచ్చి ద్రవ్య చెలామణి పెంచాలని అన్నారు.

# పిఆర్సి ఉద్యోగులకు భిక్ష కాదు

### - ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

రాజన్న సిరిసిల్లా, జనవరి 29 (నేటినిజం ప్రతినిధి): పిఆర్సి ఉద్యోగులకు భిక్ష కాదని ,తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పిఆర్సి నివేదిక టీచర్ల ఆకాంక్షలను దెబ్బతీసే విధంగా ఉందని బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు విక్నుర్తి లక్ష్మీనారాయణ అన్నారు,చందుర్తి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు, ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పిఆర్సీ నివేదిక టీచర్ల ఆకాంక్షలను దెబ్బతీసే విధంగా ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అమలైన పిఆర్సి ల కంటే తెలంగాణ తొలి పిఆర్సి అధ్వానంగా ఉందన్నారు, హెచ్ ఆర్ఎ తగ్గించడం గ్రాట్యుటీ ని రూపాయలు 16 లక్షల కే పరిమితం చేయడం సరికాదని, ఇంక్రిమెంట్ లను మూడేళ్ల కోసారి ఇవ్వాలని సూచించడం అంటే ఉద్యోగస్తులను అవమానించడమేనని అన్నారు, పిఆర్సి రిపోర్టును వెనక్కి తీసుకోవాలని, అదేవిధంగా ఉద్యోగస్తులు, టీచర్లు ఉద్యమానికి దిగక ముందే 63% ఫిట్మెంట్ ప్రకటించాలని , లేనిపక్షంలో ప్రభుత్వమే మరో పోరాటాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ర్యాకం రవి , రొండి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు,

# రామాలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

### - బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ

రాజన్న సిరిసిల్లా, జనవరి 29 (నేటినిజం ప్రతినిధి):అయోధ్యలో శ్రీ రామమందిర నిర్మాణ నిధికి తోచిన సహకారం అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు ప్రజలను కోరారు.అయోధ్య రామమందిరం నిర్మాణానికి శ్రీ కృష్ణ యాదవ్ సంఘం వారు శుక్రవారం రూ.10, 000లను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రతాప రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు హిందువుల ఆరాధ్య దైవమని పేర్కొన్నారు. అయోధ్య రామ మందిరానికి ప్రతి ఒక్కరు తోచినంత సహకారం అందించాలని సూచించారు. దేశ ప్రథమ పౌరుడైన రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ రామాలయ నిర్మాణానికి 5 లక్షల విరాళం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. రామమందిర నిర్మాణం లో భాగస్వాములు అవుతున్న వారంతా అదృష్టవంతులని ఈ సందర్భంగా రామకృష్ణ కొనియాడారు.ఈ కార్యక్రమంలో 26 వార్డు కౌన్సిలర్ ముప్పిడి సునంద శ్రీనివాస్, శ్రీనివాస్ గడప కిషోర్ రావు, చిలుక గట్టు, యాదవ సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉద్యమాన్ని నీరుగార్చే కుట్ర

### లోక్‌సభలో టిఆర్ఎస్ ఎందుకు హాజరయ్యింది: విహెచ్

హైదరాబాద్,జనవరి29(ఆర్ఎన్ఎ): రైతుల ఉద్యమాన్ని నీరు గార్చే కుట్ర జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి. హనుమంతరావు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల ట్రాక్టర్ల ర్యాలీకి పోలీసులు అనుమతి ఇచ్చి ఎందుకు జాగ్రత్తలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఎర్రకోట దగ్గర భద్రత ఎందుకు పెట్టలేదని నిలదీశారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగాన్ని 18 పార్టీలు బహిష్కరిస్తే.. టీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌కు ఎలా హాజరయ్యారన్నారు. దీంతో రైతుల పట్ల టీఆర్ఎస్ చిత్తశుద్ధి ఏంటో తెలుస్తోందని వీహెచ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని 18 పార్టీలు బైకట్ చేస్తే...టీఆర్ఎస్ ఎందుకు హాజరైందని ప్రశ్నించారు. రైతుల ఉద్యమం నీరు గార్చేందుకు టీఆర్ఎస్ మద్దతు పలికిందని అన్నారు. రైతుల ఆందోళనకు మద్దతు ఇచ్చి..రైతులను రెచ్చగొట్టారని.. కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే పద్ధతి మోడీకే దక్కిందని మండిపడ్డారు. దీప్ సిద్ధూ అసలు రైతుల ర్యాలీకి ఎందుకు వెళ్ళాడు..? అని జాతీయ జెండాను పక్కకు పెట్టి సిక్కు జెండా ఎట్లా ఎగిరేశారని నిలదీశారు. మోడీ ఇంత తెలివి కలిగినోడు అని అనుకోలేదని... రైతుల ర్యాలీకి అనుమతి ఇవ్వడం... గొడవ సృష్టించడం మోడీకే సాధ్యం అయిందని వీహెచ్ అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన సుమన్ కుటుంబానికి ఆర్థిక సాయం

### మృతుని కుటుంబానికి ఆపన్న హస్తం అందించిన టిఆర్ కె ట్రస్ట్ చైర్మన్ తోట రామ్ కుమార్



రాజన్న సిరిసిల్లా, జనవరి 29 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్ కు చెందిన కుక్కల సుమన్ అనే యువకుడు గత మూడు రోజుల క్రితం అగ్రహారం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందిన అతని కుటుంబానికిఆర్థిక సాయం అందజేసి టిఆర్ కె ట్రస్టుచైర్మన్ తోట రామ్ కుమార్ మానవత్వాన్నిచాటుకున్నారు . వివరాల్లోకి వెళితే మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు కలిగి ఉన్న సుమన్ కుటుంబ దీనపరిస్థితి తెలుసుకున్న టి ఆర్ కె చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామ్ కుమార్ వెంటనే స్పందించి వారి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం తో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. శుక్రవారం రోజున సుమన్ భార్య స్వప్నకు ఈ ఆర్థిక సహాయం అందజేసిన అనంతరం ట్రస్ట్ డైరెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో సుమన్ మృతి చెందడం ఆవేదన కలిగిస్తోందని, అతనిపై ఆధారపడ్డ భార్య ఇరువురు కుమార్తెల పరిస్థితి తెలుసుకున్న ట్రస్ట్ చైర్మన్ తోట రామ్ కుమార్ వెంటనే స్పందించి ఆర్థిక సహాయం తో పాటు బియ్యం అందజేయమని ఆదేశించినట్లు తెలిపారు .కాగా శుక్రవారం రోజున సుమన్ కుటుంబ సభ్యులను కలిసి ఐదు వేల రూపాయల చెక్కు, బియ్యం అందించిన అనంతరం ట్రస్ట్ డైరెక్టర్ మోట్టల మహేష్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో వారి కుమార్తెల చదువు నిమిత్తం అండగా ఉంటామని, దాతలు మరింత మంది ముందుకు వచ్చి సుమన్ కుటుంబానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు.అనంతరం మృతి చెందిన సుమన్ భార్య స్వప్న తో పాటు కుటుంబ సభ్యులుమాట్లాడుతూ మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి తమకు సహాయం చేసిన ట్రస్టు చైర్మన్ రామ్ కుమార్ కు ఎంతగానో రుణపడి ఉంటామని,మొట్టమొదటిసారిగా తమదైన్య పరిస్థితి తెలుసుకొని సహాయం అందజేసిన అందుకుగాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు గంగవరం శ్రీధర్ తో పాటు ఎంక్వయిరీ టీమ్ సభ్యులు ఉన్నారు.

# పద్మ అవార్డులు పొందిన తెలుగు తేజాలు

72వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం 2021కి సంబంధించిన పద్మ పురస్కారాలను ప్రకటించింది. సాహిత్యం, సామాజికసేవ, విద్య, వైద్యం, కళలు లాంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన 120 మంది ప్రముఖులకు 119 పురస్కారాలు ప్రకటించింది. పద్మ విజేతల్లో 7 పద్మ విభూషణాలు, 10 పద్మ భూషణాలు, 103 పద్మశ్రీలు ఉండడం విశేషం. పద్మ పురస్కారాల్లో 29 మంది మహిళలు, 10 మంది ప్రవాస భారతీయులు, ఒక ట్రాన్స్‌జెండర్‌తో పాటు 16 మందికి మరణానంతర ఆవార్డులు ప్రకటించారు. మన తెలుగు తేజాలు కల్నల్ సంతోష్ కుమార్‌కు మహావీరచక్ర, మన తెలుగు పాటకు పట్టాభిషేకం చేసిన బాలుకు పద్మ విభూషణ్ మరియు నలుగురికి పద్మశ్రీ పురస్కారాలు వరించాయి. వీరితో పాటు పోలీస్ శౌర్య పతకాలు, రాష్ట్రీయ బాల్ పురస్కారాలు, రాష్ట్రపతి సేవా మెడల్స్ మరియు విశిష్ట సేవా మెడల్స్ అందుకోనున్నారు.

శౌర్య పతక మహావీర చక్రుడు కల్నల్ సంతోష్ కుమార్:

15 జూన్ 2020న చైనా సైన్యంతో జరిగిన ఘర్షణలో వీరమరణం పొందిన అచ్చు తెలుగు సూర్యాపేట తేజోమయుడు కల్నల్ సంతోష్ కుమార్ యుద్ధ సమయంలో ఇచ్చే రెండవ అత్యున్నత శౌర్య పతకం మహావీరచక్ర అవార్డును మరణానంతరం ప్రకటించారు. గల్వాన్ లోయలో చైనా చొరబాటును ధైర్యంగా ఎదిరించి, నిలువరించే ప్రయత్నంలో జరిగిన ఘర్షణలో అమరత్వం పొందిన ఘటన అందరు దేశ వాసులను కలవర పరిచింది. 16వ బీహార్ రెజిమెంట్‌కు కమాండింగ్ అధికారిగా గల్వాన్ వద్ద విధులు నిర్వహించిన సందర్భంగా ఈ ఘర్షణ జరిగింది. 13 ఫిబ్రవరి 1983న సూర్యాపేటలో జన్మించిన సంతోష్ కుమార్ పాఠశాల విద్యను కోరుకొండ సైనిక స్కూల్‌లో పూర్తి చేశారు. 27 డిసెంబర్ 2000న నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరి శిక్షణ తీసుకున్నారు. 10 డిసెంబర్ 2014న బీహార్ రెజిమెంట్‌లో లెఫ్టినెంట్‌గా చేరారు. తెలంగాణ వీరుడు దేశం కోసం ప్రాణ త్యాగం చేయడం అత్యంత బాధాకరమే అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కల్నల్ సంతోష్ సతీమణి సంతోషికి గ్రూపు-1 ఉద్యోగం కల్పించింది.

బాలు పాటకు పద్మ విభూషణ్‌తో పట్టాభిషేకం:

04 జూన్ 1946న నెల్లూరులో జన్మించిన శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం భారతదేశమే మెచ్చిన సినీ గాయకుడు, సంగీత విద్వాంసుడు, టివి యాంకర్, నటుడు, సంగీత దర్శకుడు, డబ్బింగ్ కళాకారుడు, సినీ నిర్మాతగా బహుముఖీన ప్రజ్ఞను ప్రదర్శించారు. తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ మరియు మలయాళం భాషల్లో 40,000లకు పైగా పాటలకు గాత్రదానం చేశారు. తన ప్రతిభకు మెచ్చిన భరతమాత పద్మశ్రీ (2001), పద్మభూషణ్ (2011) పురస్కారాలతో పాటు 6 జాతీయ ఫిలిమ్ ఆవార్డులు, 25 నంది ఆవార్డులు, 12 ఫిలిమ్ ఫేర్ ఆవార్డులు, గిన్నీస్ వరల్డ్ రికార్డు, ఇండియన్ ఫిలిమ్ పర్సనాలిటీ ఆఫ్ ది ఇయర్ లాంటి పలు జాతీయ పురస్కారాలు పొందారు. 25 సెప్టెంబర్ 2020న చెన్నైలో కోవిడ్-19 అనంతర అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. 2021 సంవత్సరానికి పద్మ విభూషణ్ పురస్కారానికి ఎంపికైన యస్‌పిబి భౌతికంగా మన ముందు లేక పోయినా బాలు పాటలు మన ఇంటింటా మోగుతానే ఉంటాయి.

గుస్సాడీ కనక రాజుకు పద్మశ్రీ:

తెలంగాణ రాష్ట్ర కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మార్లవాయి గ్రామానికి చెందిన గుస్సాడీ గిరిజన కళాకారుడు కనకరాజుకు గ్రామీణ కళ్ల విభాగంలో పద్మ శ్రీ ఆవార్డు లభించడం హర్షదాయకం. 1940లో జన్మించిన 81 ఏండ్ల కనకరాజు చిన్నతనం నుండే గుస్సాడీ నృత్యంలో అభిమానం పెంచుకొని, అంతరించి పోతున్న కళకు పునరుజ్జీవనం కల్పించ గలిగారు. నాటి ప్రధాని ఇందిరా గాంధీ సమక్షంలో మరియు గణతంత్ర వేడుకల్లో ఎర్రకోటలో అబ్దుల్ కలాం ముందు ఆదివాసీల గుస్సాడీ నృత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసి మన్ననలు పొందారు. గుస్సాడీ నృత్యాన్ని సజీవం చేయుటలో ప్రత్యేక శిక్షకుడిగా వందలాది కళాకారులను తయారు చేశారు. గుస్సాడీ రాజుగా ఖ్యాతిగాంచిన కనకరాజు ధీంసా ఆదివాసీ నృత్యంలోనూ ప్రావీణ్యం ఉంది. ప్రముఖుల సమక్షంలో కాలుకు గజ్జె కట్టి ఆహూతులను ఉర్రూతలూగించే వారు మన కనక రాజు.

అన్నవరపు రామస్వామి వాయులీన్‌కు పద్మశ్రీ:

ఆంధ్ర ప్రదేశ్‌కు చెంది ప్రముఖ వాయువీన్ విద్వాంసుడు అన్నవరపు రామస్వామి విజయవాడ వాస్తవ్యుడు. 23 మార్చి 1923న పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు మండలం సోమవరప్పాడు గ్రామంలో జన్మించారు. తండ్రి పెంటయ్య నాదస్వర విద్వాంసులు. బాలమురళీకృష్ణ ఆప్తమిత్రుడైన రామస్వామి గత 8 దశాబ్దాలుగా 10,000లకు పైగా కచేరీల్లో వాయులీన్ సహకారం అందించారు. శాస్త్రీయ సంగీతంలో నాలుగు స్వరాలతో (సాగమని స్వరాలతో వందన రాగాన్ని మరియు సమపద స్వరాలతో శ్రీ దుర్గ రాగాన్ని) రెండు కొత్త రాగాలను సృష్టించాడు. త్రినేత్రాది మరియు వేదాది అనబడే తాళాలను కనుగొన్న మహానుభావుడు మన రామస్వామి.

డుమోలు సుమతీ మృదంగానికి పద్మశ్రీ:

ప్రముఖ మృదంగ కళాకారుణ్ణి నిడుమోలు సుమతీ రామ్మోహనరావు (దండమూడి సుమతి) 1950లో పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో జన్మించారు. విజయవాడలో స్థిర పడిన సుమతీ మంగళంపల్లి బాలమురళీకృష్ణతో పాటు అనేక సంగీత విద్వాంసులకు మృదంగ సహకారం అందించారు. పురుషాధిక్య సంగీత ప్రపంచంలో ధైర్యంగా నిలబడిన ధీర సంగీత వనితగా తొలి అడుగులు వేశారు. 2009లోనే కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారం పొందిన సుమతి తండ్రి రాఘవయ్య వద్దే మృదంగం నేర్చుకున్నారు.

డా: ఆశావాది ప్రకాశరావు పద్యానికి పద్మశ్రీ :

ప్రముఖ సాహితీవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, విద్యావేత్త, బహు గ్రంథ రచయిత, కవి, అష్టావధాన దిట్టగా పేరొందిన డాక్టర్ ఆశావాది ప్రకాశరావు కీర్తి కిరీటంతో మరో కలికితురాయి పద్మ శ్రీ చేరడం సంతోషదాయకం. అనంతపురం జిల్లా శింగనమల మండలం పెరవల్లి గ్రామానికి చెందిన ప్రకాశరావు 2 ఆగష్టు 1944న జన్మించి, ఎంఏ తెలుగు పూర్తి చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రిన్సిపల్‌గా పదవీ విరమణ చేసిన ఆశావాది చిన్నపాటి నుంచే పద్యాలు రచించేవారు. సాహితీ వేత్తగా ప్రకాశరావు 170 అవధానాలు మాత్రమే కాకుండా 60 గ్రంథాలు రచించారు. వీరి రచనలు పలు ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా తీసుకోబడ్డాయి.

పోలీస్ శౌర్య పతకాలు:

గణతంత్ర వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు రెండు శౌర్య పతకాలు (ఏసి గొంగటి గిరీష్ మరియు జేసి కూడిపూడి హరికృష్ణ), ఒక రాష్ట్రపతి సేవా పతకం (ఆర్‌యస్ఐ మాథుర్తి శ్రీనివాసరావు) మరియు 15 పోలీసు ప్రతిభా పతకాలు లభించాయి. తెలంగాణక చెందిన ఏడీజీ శిఖాగోయల్, ఐజీ శివశంకర్‌లకు ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ మరియు 17 మందికి విశిష్ట సేవా పతకాలు లభించాయి.

ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్:

ఈ ఏడాది అసాధారణ సామర్థ్యాలను ప్రదర్శించిన ఇద్దరు తెలుగు చిన్నారులకు ప్రధాన్‌మంత్రి

రాష్ట్రీయ బాల పుపస్కార్ లభించింది. విశాఖకు చెందిన శాస్త్రీయ భరతనాట్యం మరియు కూచిపూడి నృత్య కళాకారిణి అమేయ లగుడు నాలుగేళ్ల నుంచే నేర్చుకుంటూ, 6 ఏండ్ల వియస్సులోనే అరంగేట్రం చేయడం విశేషం. రంగారెడ్డి జిల్లాకు చెందిన 13 ఏళ్ల చదలవాడ హేమేష్ తయారు చేసిన ఆరోగ్య పర్యవేక్షక స్మార్ట్ రిస్ట్ బ్యాండ్ వల్ల ఆవార్డు వరించింది. రోగుల పల్స్ మరియు రక్తపోటును పర్యవేక్షిస్తూ, అసాధారణ పరిస్థితుల్లో రిస్ట్ బ్యాండ్ అలర్ట్ అందిస్తుంది.

దక్షిణ భారత సంగీత ప్రియుల హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన మెలోడీ క్వీన్ మరియు నాటింగేల్ ఆఫ్ సౌత్ ఇండియా కె. యస్, చరిత్రకు పద్మ విభూషణ్ లభించడం తెలుగు వారికి కూడా గర్వకారణం. 27 జూలై 1963న తిరువనంతపురంలో జన్మించిన చిత్ర తెలుగుతో పాటుగా దాదాపు 10 ఇతర భారతీయ భాషల్లో గత 4 దశాబ్దాలుగా 24,000 పాటలకు పైగానే పాడారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఉత్తమ నేపథ్య గాయని మరియు 6 జాతీయ ఆవార్డులు అందుకున్నారు. పద్మ ఆవార్డులు పొందిన మరియు ఆర్మీ పోలీస్ రంగంలో శౌర్య పతకాలకు ఎంపికైన పోలీసులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాం. వీరిలో కొందరైనా భారత అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' మరియు శౌర్య పతకం 'పరమవీర్ చక్ర' పొందాలని ఆశిద్దాం. ఆవార్డు గ్రహీతలందరికీ ప్రత్యేక అభినందనలు.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## ఎన్నికల కమిషన్ కార్యదర్శిగా కన్నబాబు

### ప్రవీణ్ ప్రకాశ్‌పై చర్యలకు సిఎస్‌కు ఇసి లేఖ

అమరావతి,జనవరి29(ఆర్ఎన్ఎ): ఎన్నికల కమిషన్ కార్యదర్శిగా ఐఏఎస్ అధికారి కన్నబాబు నియామకం దాదాపు ఖరారైంది. రవిచంద్రను నియమించాలని కోరినా... ఇవ్వకుండా విజయ్ కుమార్, కన్నబాబు, రాజబాబుల పేర్లను ప్రభుత్వం ప్రతిపాదించడంతో వారిలో కన్నబాబును ఎస్ఈసీ ఫైనల్ చేసినట్లు తెలియవచ్చింది. గతంలో కన్నబాబు పురపాలకశాఖ డైరెక్టర్‌గా పనిచేశారు. అంతకు ముందు రవిచంద్రను నియమించాలని ఎస్ఈసీ ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ రాసింది. అయితే ప్రభుత్వం రవిచంద్రను..కోవిడ్ వ్యాక్సినేషన్ కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కన్నబాబును ఎంపిక చేసుకోవాలని ఎన్నికల కమిషన్ భావిస్తున్నట్లు తెలియవచ్చింది. మరోవైపు ఎస్ఈసీ, ప్రభుత్వం మధ్య రాజుకున్న రాజకీయ వేడి ఇప్పట్లో తగ్గిలా కనిపించడంలేదు. ఎస్ఈసీకి ప్రభుత్వానికి మధ్య మరోమారు వివాదం చెలరేగింది. ఇప్పుడు ఎస్ఈసీ వర్సెస్ ఐఏఎస్‌ల మధ్య అధారిటీ వార్ నడుస్తోంది. ఆఖరికి మంత్రులు బొత్స, పెద్దిరెడ్డిలతో పాటు సజ్జలపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు 1ఎస్ఈసీ లేఖ రాయడంతో వ్యవహారం పీక్ స్థాయికి వెళ్లింది. ఇప్పటికే పొలిటికల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌పై చర్యలు తీసుకోవాలని సీఎస్‌కు నిమ్మగడ్డ లేఖ పంపారు. మరోవైపు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శిగా కన్నబాబును నియామించారు. కన్నబాబును నియమిస్తూ సీఎస్ ఆదిత్యనాథ్ దాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఎండీగా కన్నబాబు ఉన్నారు. అయితే రవిచంద్రను నియమించాలని కోరినా... ఇవ్వకుండా విజయ్ కుమార్, కన్నబాబు, రాజబాబుల పేర్లను ప్రభుత్వం ప్రతిపాదించడంతో వారిలో కన్నబాబును ఎస్ఈసీ ÷నైల్ చేసినట్లు తెలియవచ్చింది.

## రాష్ట్రపతి ప్రసంగానికి హనుమాన్ బెనివాల్ నిరసన

### వ్యతిరేకంగా నినదించిన ఒకేఒక్కడు

న్యూఢిల్లీ,జనవరి29(ఆర్ఎన్ఎ): బ్జడెట్ సమావేశాల ప్రారంభం రోజు శుక్రవారం పార్లమెంట్‌లో ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగం చేయగా 18 ప్రతిపక్ష పార్టీలు బహిష్కరించగా మరికొన్ని పక్షాలు హాజరయ్యాయి. అయితే ఒకప్పుడు బీజేపీకి మిత్రపక్షంగా ఉన్న పార్టీ మాత్రం నిరసన తెలిపింది. కొత్త వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఆ పార్టీకి చెందిన లోక్‌సభ సభ్యుడు గళమెత్తాడు. ప్లకార్డ్ ప్రదర్శించి రైతుల పోరాటానికి మద్దతు పలికాడు. వ్యవసాయ చట్టాలను రద్దు చేయకపోవడంతో ఎన్డీఏ నుంచి రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ బయటకు వచ్చింది. వ్యవసాయ చట్టాల రద్దు కోసం పోరాడుతూ పార్లమెంట్‌లో కూ డా ఆందోళన కొనసాగించింది. అందులో భాగంగా ఆ పార్టీకి చెందిన ఎంపీ హను మాన్ బెనివాల్ రాష్ట్రపతి ప్రసంగం చేస్తున్న సమయంలో నినాదాలు చేస్తూ అడ్డుకునే ప్ర యత్నం చేశారు. కొత్తగా తెచ్చిన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఈ సందర్భంగా సభలోనే డిమాండ్ చేశారు. సభలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సభలో ప్లకార్డు పట్టుకుని దిగిన ఫొటోలు మీడియాలో ప్రత్యక్షమ యాయి. ప్రతిపక్షాలు రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించడంపై కేంద్ర మంత్రులు తప్పుపట్టారు.

# వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలి : ఎమ